# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం | 09 జనవరి 2024 | పేజీలు 12


### నాక్‌లో మంచి గ్రేడ్ రావడానికి

# కృషి చేయాలి

జెఎన్టీయు ఉపకులపతి ఆచార్య రంగ జనార్ధన



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురం జేఎన్టీయూ విశ్వవిద్యాలయం విసి కాన్ఫ రెన్స్ హాలు లో నాక్ కమీటీ సమావేశం ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన అధ్యక్ష్యతన సోమవారం నిర్వహించారు. ఉపకులపతి మాట్లా డుతూ రాబోవు కాలంలో ప్రతి కళాశాల నాక్ గుర్తింపు తప్పని సరి అన్నారు.నాక్ లో నుంచి మం చి గ్రేడ్ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని సూచించారు. నాక్ గుర్తింపు వస్తే వర్శిటి నాణ్యత ప్రమాణాలను పెంపొందించు కోవచ్చునని తెలిపారు. వివిధ క్రైటిరియాలను క్షుణ్ణంగా అందరికి వివరిం చారు. నాక్ మాక్ కమిటీ ఈ నెల 10, 11 తేదిల లో పర్యటీంచు చున్నారని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా వ యూనివర్సిటీ లోని వివిధ వసతులను, సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి విభాగాధిపతి వారి విభాగంలోని ముఖ్య అంశాలను

మిగతా 2లో

## ధర్మవరాన్ని ప్రశాంతంగా

# ఉంచుతా..!!



- చేనేత బతికితేనే.. ధర్మవరం బతుకుతుంది
- ఆత్మహత్యలు చేసుకున్న కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటా
- మహిళల కోసం గార్మెంట్స్ పరిశ్రమలను తీసుకొస్తాను
- పాదయాత్ర ముగింపు సందర్భంగా పరిటాల శ్రీరామ్ హామీలు
- ఐదు రోజుల పాదయాత్రలో పరిటాల శ్రీరామ్ కు నీరాజనాలు

**చేనేత కార్మికులు బతికితేనే ధర్మవరం బతుకుతుందని లేదంటే అసలు మనుగడే ఉండదని నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో గత ఐదు రోజులుగా సాగిన పాదయాత్ర సోమవారంతో ముగిసింది.**

**ధర్మవరం మేజర్ న్యూస్ :** చివరి రోజు యాదవ వీధిలోని ఈశ్వరుని గుడి వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభించారు. 23, 22, 21, 20, 19, 18 వార్డుల్లో పాదయాత్ర సాగింది. ప్రతి వార్డులోనూ శ్రీరామ్ కు ఘనస్వాగతం లభించింది. భారీ గజమాలతో స్వాగతం పలకగా మహిళలు సైతం హారతులు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

04



### త్వరితగతిన అర్జీలను

# పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహిం చిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అర్జీలను స్వీకరించా రు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రి దేవి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రావు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి 450 అర్జీలను స్వీకరించడం జరిగింది.

మిగతా 2లో

### అనంత తెలుగు భాషా వైభవ సదస్సును

# విజయవంతం చేయాలి

రాష్ట్ర అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంత" తెలుగు భాషా వైభవ సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం , తెలు గు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజ యబాబు పేర్కొ న్నారు. సోమవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన మంగళవారం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తరఫున అనంతపురం నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో తెలుగు సాహితీమూర్తులను విశిష్ట స్థాయిలో పురస్కారాలు అందించి సత్కరిస్తున్నా మన్నారు. పాలన వ్యవహారాల్లో తెలుగు భాష అమలుపై సమీక్షలు నిర్వహిస్తున్నామని, కోర్టు తీర్పులు కూడా తెలుగులో వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాలన అవసరాల కోసం తెలుగు భాష సంస్కృతల పరిపుష్టికి తెలుగు భాష ప్రపంచీకరణ నేపథ్యంలో రేపటి తరం భవిత కోసం ఆంగ్లభాష అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భావాలకు అనుగుణంగా తెలుగు భాషా వికాసం కోసం కృషి చేయ ఓడం జరుగుతోందన్నారు. తెలుగు భాషకు సేవ చేస్తున్న వారు అనేకమంది ఉన్నారన్నారు. అనంత జిల్లా సాహిత్యాని కి చరిత్రాత్మక ప్రదేశమని, ప్రభుత్వం నుంచి ఏ ఇంతవరకు ఏ అవార్డు రానివారికి ఇప్పుడు సత్కరించడం

మిగతా 3లో

### నేను మాట్లాడిందేమిటి ?

# ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది ఏమిటి??

కావాలంటే నా లైవ్ వీడియో మరోసారి చూడండి... ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** నేను మాట్లాడింది నీటి గురిం చి మాత్రమే, జిల్లాస్థాయిలో తెగాల్సిన నీటి సమస్య ను సీఎంఓ స్థాయికి తీసుకెళ్లారని అధికారులను ఉద్దేశించి అన్నాను. అందరూ ఒకే పార్టీకి చెందిన వాళ్ళం అయినప్పటికీ ఎవరికివారు నియోజకవర్గ ప్రయోజ నాలకే ప్రాధాన్యమిస్తారు. ఈ క్రమంలో నేను పక్క నియోజకవర్గాల వారితో పోరాటం చేయాల్సి వస్తోందని అన్నాను. ఇలాంటి పోరాటం గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలోనూ జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జరిగింది. ఒకసారి వెనక్కి తిరిగి చూడండి. ఎమ్మెల్యే టికెట్ గురించి ప్రశ్నలు అడిగినప్పుడు, జగనన్న అప్ప చెప్పిన బాధ్యతను మేము చేసాం, ఆయన స్ఫూర్తితోనే నియోజకవర్గ ప్రజలకు మా చేతనైంది చేశాం, అని సమాధానం ఇచ్చాను. ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మో హన్ రెడ్డి గారి ఆశీస్సులు లేకపోతే 40 ఏళ్లుగా పరి ష్కారం కాని శింగనమల చెరువు లోకలైజేషన్ సాధ్యం అయ్యేదా? మిగులు జలాలను

మిగతా 2లో



# బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

- అంబ భవానివీధిలో పర్యటించిన జేసీఅస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడపత్రి పట్టణంలోని అంబా భవాని వీధిలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డి సోమవారం పర్యటించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా కె.వి.రెడ్డి నగర్, శాస్త్రి నగర్ 24,26 వార్డులో కౌన్సిలర్లు, జనసేన నాయకులతో కలిసి పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైస్ చైర్మన్ సరస్వతి, రహీం, కౌన్సిలర్లు విజయ్ కుమార్, కొత్తపల్లి మల్లికార్జున, హుస్సేన్, తలారి అరుణ, రమాదేవి, తస్లీమా తాజ్, రేష్మ పర్వీన్, లక్ష్మీదేవి మరియు జనసేన నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సమావేశాలకే పరిమితమైన

# టిడిపి-జనసేన సమన్వయం

మిగతా 04

## పరిటాల శ్రీరామ్‌ను కలిసిన దండుశ్రీనివాసులు



**శింగనమల మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో పరిటాల శ్రీరామ్ చేపట్టిన పాదయాత్రకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు సోమవారం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ,టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం, శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, పార్లమెంట్ తెలుగు రైతు అధికార ప్రతినిధి తలారితిప్పన్న, అకులేడు పవన్ సతీష్ రాయల్, రంగస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ను సస్పెండ్ చేయండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వికలాంగులకు అందుబాటులో లేకుండా ఎప్పుడు ఫోన్ చేసినా క్యాంపులో ఉన్నానని, కలెక్టర్ ఆఫీస్ లో ఉన్నానని చెబుతూ పొంతన సమాధానం చెబుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న వికలాంగుల శాఖ ఏడి అబ్దుల్ రసూల్ సస్పెండ్ చేయాలని సోమవారం కలెక్టరేట్లో జరిగిన స్పందనలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని 2016 వికలాంగుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని భూమిలేని వికలాంగులకు ఒక్కొక్కరికి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ మహిళా అధ్యక్షురాలు జయమ్మ, హుస్సేన్బి వరాలమ్మ విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరామ్ స్వరప్పా ,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## పారుతున్న నీటిలో ప్లేకార్డులు పట్టుకొని నిరసన తెలిపిన పారిశుద్ధ్య కార్మికులు మరియు ఇంజనీరింగ్ కార్మికులు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల మరియు ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఎఐటియుసికి చెందిన కార్మిక సంఘం నాయకులు అన్నారు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం కార్మికులు పారుతున్న నీటిలో ప్లేకార్డులు పట్టుకోన్ని నిరసన తెలియచేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి పట్టణ కార్యదర్శి ఈశ్వరయ్య, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జె నరసయ్య, యూనియన్ నాయకుల నాగరాజు, రమేష్, వాసు, ఇసాక్, ఆంటోనీ, హనుమంతు, శీను, సురేష్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగించడం చాలా దుర్మార్గం

**జీవో నెంబర్ 2ను వెంటనే రద్దు చేయాలి - సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు లోకేష్**

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ మండల కేంద్రంలో 28వ రోజు



యధావిధిగా దీక్షలు కొనసాగాయి ఈ దీక్ష మద్దతుగా యుటిఎఫ్ సంఘం మండల కార్యదర్శి రామాంజనేయులు, హనుమంతప్ప, రామచంద్రప్ప దీక్షలకు మద్దతు తెలిపారు. అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తక్షణమే జివో ను ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 28 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం ఈ ప్రభుత్వ నియంతృత్వవైఖరికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం ఖాతరు చేయని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను క్రూరచట్టాల ద్వారా అణచివేయాలని చూడడాన్ని చాలా దుర్మార్గమైన చర్య. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడంతోనే సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందకు 'ఎస్మా'ను అంగన్వాడీలపై ప్రయోగించి సమ్మెను నిషేధించడం జీతాల్లో కోత విధించడం అత్యంత దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నది. నా అక్కచెల్లెలు అని మాట్లాడే ప్రభుత్వ నేతలు ఎస్మా ద్వారా ఆ అక్కచెల్లెల గొంతు నొక్కాలని చూస్తే పర్యావసానాలు కూడా తీవ్రంగానే వుంటాయన్నారు. ప్రభుత్వ నియంతృత్తవ వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని సిఐటియుగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ, మండల నాయకులు రూప, అనురాధ,లలిత, యుటిఎఫ్ నాయకులు రామాంజనేయులు, ఎం మల్లికార్జున, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మండల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ తదితరుల పాల్గోన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా
# సంక్రాంతి సంబరాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని మూడవ రోడ్ లో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి భోగి మంటలు వెలిగించారు.

పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు, సీ .కరుణాకర్ బాబు, ప్రధానోపాధ్యాయురాలు జి లావణ్య రామ్ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే నూతన క్రాంతి అని, పల్లె ప్రజల్లో ఆనంద ఉత్సవాలతో మూడు రోజులు పాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి అన్నారు. ఈ పండుగ వాసంలో రావడం జరుగుతుందని, అన్ని పండుగలు తిధి ఆధారంగా జరుపుకుంటే, సంక్రాంతి పండగ మాత్రం సూర్య గమనం ఆధారంగా జరుపుకుంటారని తెలిపారు. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణ యానం పూర్తిచేసుకుని ఉత్తర యానంలోకి ప్రవేశించేటప్పుడు ఈ పండగ జరుపుకుంటారని తెలిపారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడానికి మకర సంక్రమణం, ఈ శంకరమనాన్ని సంక్రాంతి అని కూడా అంటారని తెలిపారు. సంక్రాంతి పండుగకు రైతులు సంవత్సరం అంతా కష్టపడి పంట చేతికొచ్చే ఇల్లంతా దానంతో కలకలలాడుతుంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్సై



**యాడికి, మేజర్ న్యూస్ :** రక్తదాన శిబిరాన్ని సోమవారం యాడికి ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో ఎస్ఐ ఆధ్వర్యంలో సేవా బ్లడ్ బ్యాంక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, సేవా బ్లడ్ బ్యాంక్ తాడిపత్రి చైర్మన్ లక్ష్మణరావు, తాడిపత్రి బ్లడ్ బ్యాంక్ మేనేజర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. అంతేకాక ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదంలో వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి సమయంలో రక్తం అవసరమని ప్రస్తుతం ఇలాంటి బ్లడ్ బ్యాంక్ సేవా కార్యక్రమంలో నిర్వహించడం పలువురు ప్రాణాలు కాపాడిన వారు వారిని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురి సేవా బ్లడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భంభం బాబా భక్తులకు అన్నదానం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లాలోని తెనగల్లు



గ్రామంలోని భంభం బాబా సేవా సమితి వద్ద సోమవారం అనంతపురం కు చెందిన సేవకులు పివి పద్మజ, పివీ మురళి ఆధ్వర్యంలో గురుదేవుల దీక్ష పరులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు పివి మురళి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, ఆధ్యాత్మిక సంపాదన, ఐశ్వర్యములు కలిగించాలని భంభం బాబా, అన్వారానంద బాబా గురుదేవులను ప్రార్థించారు.

# నాక్‌లో మంచి గ్రేడ్ రావడానికి కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి

ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. ప్రతి విభాగం లో ల్యాబరేటరీలను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం నాక్ మాక్ కమిటీ పలుసూచనలను మరియు సలహాలను ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ ఆచార్య ఎం. విజయకుమార్ , రిజిస్ట్రార్ ఆచార్య సీ. శశిధర్, ఐ క్యు ఏసి డైరెక్టర్ ఆచార్య సుబ్బారెడ్డి ,వర్శిటీ డైరెక్టర్‌లు, అనంతపురం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాధిపతులు, కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేను మాట్లాడిందేమిటి ?

మొదటి పేజీ తరువాయి

మా నియోజకవర్గ చెరువులకు కేటాయించుకోవడం అయ్యే పనేనా? సీఎం రిలీఫ్ ఫండ్ మొదలుకొని ఎన్నో రకాలుగా మా నియోజకవర్గ ప్రజలను ఉదారంగా ఆయన ఆదుకున్నా రు. ఇవన్నీ మర్చిపోతామని ఎలా అనుకున్నారు? అనవసరంగా ఎక్కడికక్కడ నా మాటలను వక్రీకరించి, పద్మావతి పార్టీకి గుడ్ బై చెబుతోందని, ఎదురు తిరిగిందని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ నేను, నా భర్త ఆలూరు సాంబశివారెడ్డి జగనన్నకు విధేయులం. రాజకీయంగా ఓనమాలు తెలియని మమ్మల్ని జగనన్న ఈరోజు ఈ స్థాయికి తీసుకొని వచ్చారు. మాది రాజకీయ కుటుంబం కాదు, అనవసర రాజకీయాలు చేయడం మా చేతకాదు. మాకు తెలిసిందల్లా ఒక్కటే మాకు చేతనైందల్లా ఒక్కటే అది జగనన్న అడుగుజాడల్లో నడవడం మాత్రమే అన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు

## త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఆలస్యం ఉండరాదన్నారు. మళ్లీ రీఓపెన్ కాకుండా నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని, ఈ విషయమై నిత్యం మానిటర్ చేయాలన్నారు. ఆడదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఈనెల 10వ తేదీ నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా టీమ్ ల ఏర్పాటు, గ్రౌండ్లను సిద్ధం చేయడం, షెడ్యూల్ ని పూర్తి చేయడం, షెడ్యూల్ వివరాలు క్రీడాకారులకు తెలియజేయడం తదితర అన్ని అంశాలు 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఎక్కడ పెండింగ్ ఉంచకుండా అన్ని మండలాల్లోనూ ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఎల్డిఎం సత్యరాజ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్ల నాయక్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, డిఎస్ఓ శోభారాణి, స్పందన తహసీల్దార్ మారుతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ విడుదల



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్లను అనంతపురం పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మాజీ మంత్రి లక్ష్మీదేవమ్మా కోడలు, వైసీపీ మహిళ నాయకురాలు చందన, శివాజీ వైసీపీ మండల కన్వీనర్, సత్యనారాయణశాస్త్రి, జర్నలిస్ట్ టి.రాజు స్థానికులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి... ఎంపీకి విన్నవించిన అంగన్వాడీలు

**కుందుర్పి, మేజర్ న్యూస్** మండల కేంద్రమైన కుందుర్పిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎంపీ తలారి రంగయ్యని అంగన్వాడీ ఉద్యోగులు కలిసి రాష్ట్ర ప్రభుత్వం తమపై విధించిన ఎస్మా చట్టాన్ని ఎత్తివేసి జీవో నెంబర్ రెండు రద్దుచేసి తమ సమస్యలు పరిష్కరించాలని ఆయనకు విన్నవించారు. అనంతరం సమస్యలతో కూడా వింత పత్రాన్ని ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల లక్ష్యంపై అవగాహన

### ముందుగా ఆ సంస్థ చైర్మన్ బద్దే నాయక్ చదివిన కళాశాలలో ప్రారంభించిన సభ్యులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : విద్యార్థుల లక్ష్యం – వారి జీవిత ఆశయం పట్ల వారికి అవగాహన కార్యక్రమాన్ని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు. సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలోని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ప్రేరణ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైకాలజిస్ట్ సంపత్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్నాథ్ హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థుల్లో ప్రేరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. అంతే కాకుండా సమాజంలో విద్యార్థులు వారి తల్లి, దండ్రులను తక్కువ చూపు చూస్తూ మన భవిష్యత్ కోసం వారు పడే కష్టాలను తెలియజేస్తూ విద్యార్థుల్లో అవగాహన కల్పించామన్నారు. ఈ తరగతుల్లో విద్యార్థులకు లక్ష్యం – జీవితం అనే అంశం పై లోతైన అవగాహన కల్పించి వచ్చే పరీక్షల్లో ఎలా రాయాలి అని సైకాలజిస్ట్ సంపత్ వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల కళ్యాణమండపంకు 20సెంట్ల స్థలం మంజూరు

### నేడు ఎమ్మెల్యే వైవిఆర్ చేతుల మీదుగా ఆర్డర్ల కాపీ అందజేత

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : విశ్వబ్రాహ్మణ కులానికి దేవాలయం నిర్మించుకోవడానికి గత నెలలో అధికారికంగా 9 సెంట్ల స్థలానికి సంబంధించి సర్టిఫికేట్ ఇచ్చారు. త్వరలో దేవాలయ నిర్మాణానికి భూమిపూజ తేది నిర్ణయించి ప్రతి ఒక్కరిని స్వయంగా ఆహ్వానిస్తామని గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కె. సంపత్ కుమార్ ఆచారి తెలిపారు. అలాగే గతంలో శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి వారు మాట ఇచ్చి ఉన్నారు. కొన్ని కుల సంఘాలకు కళ్యాణ మండపం నిర్మించుకోవడానికి 20 సెంట్ల స్థలం ఇస్తామని చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారం 2024 జనవరి నెల 9వ తేదీ, మంగళవారం సాయంత్రం 3గంటలకు గుంతకల్లు పట్టణం, అపోలో సర్కిల్, వైయస్ఆర్ విగ్రహం వద్ద జరుగు సామాజిక సాధికార బస్సు యాత్రలో మన విశ్వబ్రాహ్మణ కులానికి కూడా కళ్యాణమండపం స్థలానికి సంబంధించిన గవర్నమెంట్ ఆర్డర్ కాపీని ఇస్తున్నారన్నారు. కావున గుంతకల్లు మండలంలో ఉన్న మన విశ్వబ్రాహ్మణ కుల బంధువులందరు ఈ కార్యక్రమములో తప్పక పాల్గొని శాసన సభ్యుల వారికి శుభాకాంక్షలు తెలియజేయాలని గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కె. సంపత్ కుమార్ ఆచారి కోరారు.



కె సంపత్ ఆచారి, అధ్యక్షులు

## నిరుపేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్: పేద మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల స్థలాలు కల్పించాలని సోమవారం అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోను, కసాపురం గ్రామంలోని అనేక మంది ఇళ్ల స్థలాలు లేక వారందరు బాడుగ ఇళ్లలో వుంటు బాడుగ కట్టలేక అనేక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, వీరందరు ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల కులాలకు చెందిన వారు వీరందరు వివిధ రకాల కూలి పనులు చేస్తు జీవించడం జరుగుతుందన్నారు. వీరు చేస్తున్న కూలిలో వారి బ్రతుకు సాగడమే కష్టంగా ఉన్నది. అలాంటి పరిస్థితులలోవీరు స్థలాలు కొనగోలు చేసుకునే పరిస్థితులలో లేరు. వీరందరికి పట్టాలు ఇవ్వవల్సిందిగా గతంలో చాలా సార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు. కానీ వారు ఇంతవరకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదన్నారు. కావున ఇప్పటికైన పేదల పరిస్థితులను గమనించి వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, గృహవసతి కల్పించవలసిందిగా తహశీల్దారును కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ నాగార్జున రెడ్డి బాధ్యతలు స్వీకరణ



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి నూతన సిఐగా సోమవారం బి నాగార్జున రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

### అనంతపురం పార్లమెంట్ స్థానానికి...

## తెదేపా అభ్యర్థిగా అవకాశం కల్పించండి

### ఉరవకొండ న్యాయవాది వాల్మీకి శీనప్ప

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రానున్న సాధారణ ఎన్నికల్లో అనంతపురం పార్లమెంటు స్థానానికి తెదేపా అభ్యర్థిగా వాల్మీకి సామాజిక వర్గం నుంచి తనకు అవకాశం కల్పించాలని తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును కోరనున్నట్లు, అభ్యర్థిత్వానికి సంబంధించి తన వివరాలను రాష్ట్ర కమిటీకి పంపనున్నట్లు ఉరవకొండ న్యాయవాది వాల్మీకి శీనప్ప విలేకరులకు తెలిపారు. సోమవారం స్థానిక వాల్మీకి కళ్యాణ మండపంలో నియోజకవర్గ వాల్మీకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశానన్నట్లు చెప్పారు. ఎస్. కె యూనివర్సిటీ లో న్యాయ విద్య చదువుతూ అక్కడ తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య ఏర్పాటుచేసి విద్యార్థులను పార్టీ పట్ల ఆకర్షితులను చేసి తన వంతు విధేయతను చూపినట్లు పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆదేశాల మేరకు తెదేపా జిల్లా కార్యదర్శిగా, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా పార్టీకి సేవలు అందించినట్లు వెల్లడించారు. గతంలోతెదేపా తరపున అనంతపురం నుంచి పార్లమెంటు స్థానానికి అవకాశం కల్పించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరగా, ఎంపీ సీటు ఖరారు చేస్తూ పలు పత్రికల్లో సైతం ప్రకటించినట్లు తెలిపారు. ఆఖరిలో ఈనాడు అధినేత రామోజీరావు సిఫారసు మేరకు పార్టీ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు కు ఎంపి స్థానాన్ని కేటాయించినట్లు గుర్తు చేశారు. అయితే పార్టీ పట్ల ఎలాంటి వ్యతిరేక భావజాలం ప్రదర్శించకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ అప్పటి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు విశేష కృషి చేసినట్లు పేర్కొన్నారు. ప్రతిపక్షాలు సైతం తమ పార్టీలోకి లాగేందుకు ఎన్నో ఒత్తిళ్లు చేసినా వాటికి తలొగ్గలేదని నేటికీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా సేవలందిస్తున్నానని చెప్పారు. అయితే అనంత పార్లమెంట్ పరిధిలోని ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్, సింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో అధిక శాతం వాల్మీకులు తెదేపా కి విధేయులుగా ఉన్నట్లు గుర్తు చేశారు. వాల్మీకి సామాజిక వర్గం నుంచి తనను అనంతపురం పార్లమెంట్ స్థానానికి అభ్యర్థిగా ప్రకటించాలని, అభ్యర్థిత్వానికి సంబంధించి పూర్తి వివరాలు తెదేపా పార్టీ అధ్యక్షులు అచ్చ న్నాయుడు, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా వాల్మీకి నాయకులు పార్టీ మండల కార్యదర్శి జంగిడి గోవిందు, మోపిడి రాజగోపాల్, ఇంద్రావతి సుధాకర్, మాజీ సర్పంచ్ ఓబులేసు, వెంకటేశులు, వాల్మీకి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

### ఆకట్టుకున్న హరిదాసు, గంగిరెద్దు, కోడి పందేలు వేస దారులు

### ముగ్గుల పోటీలలో గెలుపొందిన తల్లులకు బహుమతుల ప్రధానం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెలుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి –1 మల్లారెడ్డి, వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక, విశ్రాంతి ఉపాధ్యాయుడు నాగరాజు పాల్గొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి పల్లెటూరి వాతావరణం మోడల్స్ ద్వారా ఏర్పాటుచేసి, హరిదాసు, గంగిరెద్దు, సంప్రదాయ దుస్తులను ధరించి, భోగి మంటలు వేసి గాలిపటాలు ఎగరవేశారు. చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులు ఎంఈఓ మల్లారెడ్డి, డాక్టర్ ప్రియాంక, విశ్రాంతి ఉపాధ్యాయ నాగరాజు మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయాలను, ముఖ్యమైన పండుగల ప్రత్యేకతలను ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పండుగలు, సాంప్రదాయాలపై సన్ రైజర్స్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉపాధ్యాయులతో కళ్లకు కట్టినట్లుగా విద్యార్థులకు తెలియజేస్తుండడం అభినందనీయమన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే రైతులకు, ఆడపడుచులకు ఎంతో ఇష్టమన్నారు. 7వ తరగతి విద్యార్థి సుమంత్ హరిదాసు వేషం ఎంతగానో



ఆకట్టుకుంది. అనంతరం చిన్నారులు సంక్రాంతి పాటలకు నృత్య ప్రదర్శన చేశారు.

**విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు.. గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం** : బెలుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 23 మంది పాల్గొన్నారు. గంట వ్యవధిలో ముగ్గు,రంగులతో అందంగా ముగ్గులు వేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ మల్లారెడ్డి, డాక్టర్ ప్రియాంక, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు ముగ్గులను పరిశీలించి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులకు విజేతలను ఎంపిక చేశారు. వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ –1 మల్లారెడ్డి, డాక్టర్ ప్రియాంక, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయినిలు సంధ్య, శైలజ, రషీద, అఖిల, మమత, గౌతమి, ఎం శైలజ, భారతి, రోజా, ఎర్రి స్వామి, నిత్య ప్రకాష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అనంత తెలుగు భాషా వైభవ సదస్సును విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

జరుగుతుందన్నారు. 10 మంది సాహితీస్రష్టలకు తెలుగు భాష సేవ జీవిత సాఫల్య పురస్కారాలతోనూ, 40 మంది తెలుగు భాష సేవా ప్రతిభ పురస్కారాలతోనూ, ఇంకా 40 మంది కవులు, కళాకారులను కూడా ఇందులో సత్కరిస్తున్నామన్నారు. భాషకు, సమాజానికి చేసిన సేవ ప్రాతిపదికన పురస్కారాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా అధికార భాషా సంఘం తరపున చాలా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం పై రాజకీయాలకు లాగి విమర్శలు చేయడం తగదన్నారు. పాలనా వ్యవహారాల్లో, భాషా పరిరక్షణలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జయహో శ్రీకృష్ణదేవరాయ నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని, ఈ ప్రదర్శనను వీక్షించేందుకు తెలుగు భాషాభిమానులు, జిల్లా ప్రజలు తరలిరావాలన్నారు. పండుగ వాతావరణంలో అనంత తెలుగు భాషా వైభవ సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సభా కార్యక్రమం, అతిథుల ప్రసంగాలు, పురస్కారాల ప్రధాన కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి, ఐఆండ్ పిఆర్ డిఐపిఆర్ఓ పి.గురుస్వామి శెట్టి, డిఈఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పత్రం సమర్పించిన పాత్రికేయులు



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో పనిచేస్తున్నటు వంటి తహశీల్దార్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. పాత్రికేయులు మాట్లాడుతూ గత రెండు రోజుల కిందట ఉరవకొండ పట్టణంలో సామాజిక సాధికార బస్సు యాత్ర వచ్చినందున వార్త కవరేజ్ చేసేందుకు వెళ్లినటువంటి పాత్రికేయులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేయించుకోవడం చాలా సిగ్గుచేటని అలాంటి వారిని వెంటనే అరెస్టు చేయాలని తహశీల్దార్ కు తెలియజేశారు. ఎందుకంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్నటువంటి పాత్రికేయులకే రక్షణ కరువైతే ఈ ప్రభుత్వంలో ప్రజలకు ఎక్కడ న్యాయం జరుగుతుందన్నారు. ఏది ఏమైనా రాబోయే రోజులు ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బు శ్రీనివాసులు, మల్లికార్జున, నాగరాజు, శివ, భీమా తదితరులు పాల్గొన్నారు.

## సమావేశాలకే పరిమితమైన
# టిడిపి-జనసేన సమన్వయం

- ఎన్నికలు సమీపిస్తున్నా ఉమ్మడిగా ప్రజల్లోకి వెళ్లేది ఎన్నడూ ?
- ఎవరికే వారే కార్యక్రమాలు, ఆందోళనలు
- ఇప్పుడు ఇలా ఉంటే... ఎన్నికలప్పుడు సమన్వయంతో ఎలా పనిచేస్తారు ?

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**

వచ్చే సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ నియంత,అప్రజాస్వామిక ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా టిడిపి, జనసేనలు కలసి పనిచేస్తాయని ఆ పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గతంలోనే ప్రకటించారు. అందులో భాగంగానే రాష్ట్రస్థాయి నుండి జిల్లా, నియోజకవర్గ స్థాయి వరకు టిడిపి, జనసేన నాయకుల సమన్వయ సమావేశాలు కూడా నిర్వహించారు. ఇప్పటికే అన్ని చోట్ల పూర్తయి దాదాపు నెలరోజులపైన గడుస్తుంది. అనంతపురము జిల్లా కేంద్రంలో గుత్తి రోడ్డులోని శ్రీ 7 కన్వెన్షన్ హాలులో నవంబర్ 14నఉమ్మడి అనంతపురము జిల్లా టిడిపి,జనసేన నాయకుల సమన్వయ సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఉమ్మడిగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వివరించాలని, రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా సమన్వయంతో కలసికట్టుగా పనిచేసి వైసీపీ ప్రభుత్వంపై పోరాటాలు చేస్తూ వచ్చే ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేద్దామని తీర్మానించారు. ఆ రోజు ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో టిడిపి,జనసేన నాయకుల మధ్య సమన్వయం సమావేశానికే పరిమితమైంది తప్ప అమలులో రెండు పార్టీలు కలసి ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లలేకపోయారనేది గత నెలన్నర రోజుల చేపట్టిన కార్యక్రమాలను పరిశీలిస్తే తెలిసిపోతుంది. కేవలం ఒకటి,రెండుసార్లు మాత్రమే ఆయా నియోజకవర్గాల్లో టిడిపి,జనసేన నాయకులు ఉమ్మడిగా కలసి పలు కాలనీలు, గ్రామాల్లో పర్యటించి చేతులు దులుపుకున్నారు. దీన్ని బట్టే అర్థమవుతుతోంది టిడిపి-జనసేన నాయకుల మధ్య సమన్వయం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. అయితే టిడిపి, జనసేన పార్టీలు వేర్వేరుగా కార్యక్రమాలు చేపడుతున్నారు. టిడిపి నాయకులు బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రజల్లోకి వెళుతుండగా... జనసేన నాయకులు కూడా యువతను పార్టీలోను ఆహ్వానిస్తూ పార్టీ బలోపేతంపై దృష్టి పెడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. అయితే సాధారణ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నా పార్టీల అధినేతల ఆదేశాలను అమలులో కిందిస్థాయిలో టిడిపి,జనసేన నాయకులు సమన్వయంతో పనిచేయలేకపోతే ఇక ఎన్నికలప్పుడు ఇరు పార్టీల మధ్య ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయోననే చర్చ జరుగుతోంది. ఇరు పార్టీలు నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు ముందు నాయకులు, కార్యకర్తల మధ్య సహృద్భావ వాతావరణం, సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో మంచి ఆశాజనమైక ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. మరి ఇరు పార్టీలు నాయకులు మున్ముందు సమన్వయంతో పనిచేస్తారా లేక ఎమ్మెల్యే టికెట్లు కేటాయించిన తరువాత ఏ పార్టీకి ఎక్కడ టికెట్ ఇస్తారో అప్పుడు చూద్దాములే అని వేచిచూస్తున్నట్లు సమాచారం.

## మైనారిటీలను నిలువునా
# మోసగించిన జగన్



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గంలో జగన్ పాలనలో మైనారిటీల అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని మాజీ మంత్రి,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజ్ లో భాగంగా డీ. హిరెహల్ మండల కేంద్రంలో అర్థాంతరంగా ఆగిపోయిన షాది మహల్ వద్ద సోమవారం ఆయన 39వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో డీ. హిరేహల్ శివార్లలో రూ.30 లక్షలతో మైనార్టీ షాది మహల్ నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. కనేకల్లులో కూడా టిడిపి హయాంలో ప్రారంభించిన భవన నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోయిందన్నారు. అదే విధంగా రాయదుర్గం పట్టణంలో దాదాపు రూ. 70 లక్షలతో భూమి చేసిన షాది మహల్ నిర్మాణాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. తమ హయాంలో నిధులు మంజూరు చేసి ప్రారంభించిన భవన నిర్మాణాలను పూర్తి చేయకుండా మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి వైసీపీ తూట్లు పొడుస్తోందన్నారు. మైనార్టీ ఓట్లు దండుకొని గద్దెనెక్కిన జగన్ రెడ్డి ముస్లింలకు తీరని అన్యాయం చేస్తున్నాడన్నారు. టిడిపి హయాంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. కొత్తవి తీసుకురారు, ఉన్నవి పూర్తి చేయలేని చెత్త ప్రభుత్వం వైసీపీదేనన్నారు. రాయదుర్గం మండలం కెంచానపల్లి గ్రామంలో షాది మహల్ నిర్మాణాన్ని పూర్తి చేశామని గుర్తు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మసీదుల్లో మౌలిక వసతులకు కూడా ప్రత్యేక నిధులు మంజూరు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అర్థాంతరంగా ఆగిపోయిన మైనార్టీల ప్రగతి పనులు మళ్లీ చంద్రబాబు పాలనతోనే ముందుకు సాగుతాయన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి ఒక్క చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. మైనార్టీల బాగు గురించి ముస్లిం సోదర సోదరీమణులు ఆలోచన చేసి తెలుగుదేశం పార్టీని బలపరచాలని కాలవ శ్రీనివాసులు మనవి చేశారు.




## శ్రీ చైతన్య పాఠశాలలో
# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఏ టీ పీ -7 బ్రాంచ్ లో ప్రిన్సిపల్ పర్వీన్ మేడం గారి అధ్యక్షతన మన రాష్ట్ర పండుగ,రైతుల పండగ అయినా మకర సంక్రాంతి వేడుకలు ముందుగా పాటశాలలో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏజీఎం సుబ్బారెడ్డి గారు వచ్చారు. పాఠశాలలో ముందే సంక్రాంతి వచ్చిందేమో అన్నట్లుగా పాఠశాల పల్లెటూరి వాతావరణంలో సంతరించుకునేలా అలంకరించబడింది. అందులో పిల్లల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ వేడుకలలో పాల్గొన్న తర్వాత తన చిన్నతనంలో ఊర్లో సంక్రాంతి వేడుకలు గుర్తు వచ్చాయి అంటూ పర్వీన్ మేడం గారికి ధన్యవాదాలు తెలియజేశారు. అప్పుడు ఊరికి వచ్చే హరిదాసులు, గంగిరెద్దులవెంట వీధి వీధి తిరుగుతూ కోలాహలంగా గెంతులేసిన రోజులు నేమరువేసుకున్నరు. ఈ పండుగ విశిష్టతను ఈ పండుగలో పిల్లలకి ఇచ్చే ప్రాధాన్యతను,పంట చేతికి వచ్చినప్పుడు రైతులు వ్యక్తం చేసే ఆనందాన్ని, పశువులకు మనం ఇచ్చే ప్రాధాన్యతను పిల్లలకు సవివరంగా వివరించి ఈ పండుగ ప్రతి ఒక్కరూ జరుపుకొని మన సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఇక్కడకి వచ్చిన వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో నిర్వహించిన రంగు వల్ల పోటీలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలలో విజయం సాధించిన వారికి పాఠశాల ప్రిన్సిపల్ పర్వీన్ మేడం,సుబ్బారెడ్డి గారు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రమోహన్ ప్రైమరీ ఇంచార్జ్ , ప్రీ ప్రైమరీ ఇన్చార్జి,ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పెన్న హోబిలం ఉత్తర ద్వార గోపురం



## ఆలయ హుండీల లెక్కింపులో
# గోప్యత విచారకరం
### ఆలయ అధికారి నిర్వాకం.. భక్తాదుల పెదవి విరుపు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ హుండీల లెక్కింపుల్లో దేవదాయ శాఖ అధికారులు ప్రదర్శిస్తున్న గోప్యత విచారకరమని పలువురు భక్తాదులు పెదవి విరుస్తున్నారు. ఆలయ హుండీల లెక్కింపుకు ఒకరోజు ముందు నరసింహా స్వామికి భక్తాదులు సమర్పించిన కానుకలను లెక్కిస్తున్నట్లు మీడియాకు తెలపడం లో పరమార్థం ఏమిటని ఆలయ సిబ్బంది సైతం గుసగుసలాడుతున్నారు. ఆలయ అధికారి స్వామి వారి హుండీలను లెక్కిస్తున్నట్లు గత ఐదు రోజుల క్రితమే సంబంధిత కార్యాలయాలకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. స్వామి కానుకలను లెక్కించే వివరాలను కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తెలపడం, మీడియాకు మాత్రం ఆలస్యంగా చెప్పడంలో ఆంతర్యమేమిటనీ భక్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అభివృద్ధి లో భాగంగా ఆర్థిక పరమైన వ్యవహారాలను సైతం ఆలయ అధికారి గుమ్మనంగా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఆలయ కార్యక్రమాలను గతంలో విధులు నిర్వహించిన అధికారులు మీడియాకు ముందుగానే వెల్లడించేవారని, తమరు కూడా అలాంటి విషయాల పట్ల ముందస్తు సమాచారం తెలపాలని ఆలయ అధికారి దృష్టికి తెలిపినా ఆయనలో ఎలాంటి మార్పు కనిపించకపోవడం ఆయన తీరు పట్ల పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తు లోనైనా ఆలయ నిర్వహణలో చేపట్టే కార్యక్రమాలను కాస్త ముందుగానే మీడియాకి తెలపాలని పలువురు పాత్రికేయులు కోరుతున్నారు.

# ధర్మవరాన్ని ప్రశాంతంగా ఉంచుతా..!!

మొదటి పేజీ తరువాయి





అలాగే సమస్యలు కూడా వినిపించారు. ప్రధానంగా పింఛన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ, రోడ్డు సమస్యలు అలాగే మహిళలకు ఉపాధి లేకపోవడం, చేనేత కార్మికుల ఇబ్బందులు ఇలాంటివన్నీ శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు.

గత ఐదు రోజులుగా ఏ కాలనీలో చూసిన సమస్యల వెల్లువ కనిపించింది. శ్రీరామ్ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. అలాగే బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టోలోని పథకాలను కూడా ప్రజలకు వివరించారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులతో ఈ ఐదు రోజుల్లో చాలా చోట్ల ముఖాముఖిలు నిర్వహించారు. చివరి రోజు పాదయాత్ర ముగింపు తర్వాత ఎన్టీఆర్ సర్కిల్లో ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో ఏ కాలనీలో చూసినా సమస్యలే కనిపించాయని.. మొత్తం 40 వార్డులలో తాను పర్యటించినట్లు వివరించారు. కనీసం చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కరించకపోతే ఇక గుడ్ మార్నింగ్ కార్యక్రమం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తాను దగ్గర్నుంచి చూసానని.. కొంతమంది కార్మికులు తినడానికి కూడా తిండి లేదని చెప్పడం తనను చాలా బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే ఎమ్మెల్యే కేతిరెడ్డి జోలె పట్టి కార్మికుల కోసం భిక్షాటన చేశారని కానీ ఆ జోలెకు రంధ్రం పడిన విషయం అందరికీ తెలుసన్నారు. తాను అలా చేసే పరిస్థితి ఉండదన్నారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల పిల్లలను ఆదుకునే విధంగా ఒక కమిటీని వేస్తానని చెప్పారు. మరోవైపు ధర్మవరం ప్రాంతంలో మహిళలకు ఎక్కువమందికి ఉపాధి లేకుండా పోయిందని వారికి గార్మెంట్స్ పరిశ్రమలు కూడా తీసుకొస్తానని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక రాజకీయాలను రాజకీయాలుగా మాత్రమే చూస్తామని వ్యాపారులను ఎక్కడ ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ధర్మవరంలో ఇక అరాచకాలకు ముగింపు పలుకుతానని ఇన్ని రోజులు సాగించిన దందాలు ఇకముందు ఉండబోవని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, పరిషే సుధాకర్, పురుషోత్తం గౌడ్, కొత్తపేటఆది భీమినేని ప్రసాద్ నాయుడు, కత్తుల బాబ్జి, డాక్టర్ దలవాయి కుల్లాయప్ప, వరదరాజులు, రాళ్లపల్లి షరీఫ్, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయం స్పందనకు 179 పిటీషన్లు

**– జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి మరియు గ్రామ సచివాలయాల ద్వారా( జూమ్ ద్వారా) కలిపి మొత్తం 179 పిటీషన్లు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎస్బీ సి.ఐ ఇందిర, దిశ సిఐ చిన్న గోవిందు, పాల్గొన్నారు.

## 226 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష పరిధిలో పని చేస్తున్న 226 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సమగ్ర శిక్ష ఏపిసి జె. వర ప్రసాద్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు-27, అకౌంటెంట్లు-13, మెసెంజర్లు- 26, ఎంఐఎస్ లు -21, సీఆర్పీలు- 137, పిటిఐ లు ఇద్దరూ, మొత్తం 226 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, వీటిని ఎమ్మార్సీలకు పంపించామని, నోటీసు అందుకున్న ఉద్యోగులు ఆరు రోజుల్లో వివరణ ఇవ్వాలని, వారు ఇచ్చే వివరణను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని ఏపీసి తెలిపారు.

## ఆకుల రఘురామయ్యకు తెలుగుభాషా సేవ ప్రతిభా పురస్కారం..



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** తెలుగు భాషా వికాసానికి చేస్తున్న సేవకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తెలుగు భాష సేవ ప్రతిభా పురస్కారం కు ఆకుల రఘురామయ్యను ఎంపిక చేసింది. తెలుగు భాషా వైభవ సదస్సును ఈనెల 9న అనంతపురం జేఎన్టీయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులో తెలుగు భాషా సేవా ప్రతిభా పురస్కారాన్ని స్వీకరించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి విజయబాబు ఆకుల రఘురామయ్యకు ఆహ్వానం పంపారు. తెలుగు భాషా సేవా ప్రతివా పురస్కారం కు ఆకుల రఘురామయ్య ఎంపికైన సందర్భంగా కవులు, కళాకారులు, సాహితి సంస్థ ప్రతినిధులు,సేవా సంస్థ నిర్వాహకులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

### మండల స్థాయి ఆడదాం ఆంధ్రకు ఎంపికైన క్రికెట్ టీంకు

## షర్టులు అందజేసిన ఉపాధ్యాయుడు



అనంతపురం రూరల్, మేజర్ న్యూస్ : ఆదుదాం ఆంధ్ర ఆత్మకూరు మండల క్రికెట్ టీం కు ఎంపికైన సనప క్రికెట్ టీంకు సనప హైస్కూల్ ఉపాధ్యాయుడు నీలూరి రమణారెడ్డి తన సొంత డబ్బులతో సోమవారం టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనప హై స్కూల్ హెచ్ఎం సుధ, పిడి నాగరాజు టీచర్స్ రామ్మోహన్, ప్రభాకర్ ,మదన్మోహన్, మురళి, రవి లలిత, చంద్రకళ, అరుణ, అనురాధ, కవిత, ఆచారి, సెక్రెటరీ కీర్తన, కోచ్ పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సోమవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఏజీ ఎం రమేష్ బాబు, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ సర్ఫరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరి గింది. భోగి మంటలు , పచ్చటి తోరణాలు, రంగు రంగుల రంగవ ల్లికలతో తీర్చిదిద్దిన అందమైన ముంగి ళ్ళు, తెలుగు సాంప్రదాయాలు ఉట్టిపడేలా తీర్చిదిద్దారు .పాఠశాల ఆవరణ ము లో తీర్చిదిద్దిన "బొమ్మల కొలువు " విద్యార్థులను, తల్లి దండ్రులను ఎంతో ఆకర్షించింది ."చిన్నారులకు సాంప్రదాయబద్ధంగా నిర్వ హించే" భోగి పళ్ళ ఉత్సవాన్ని " నిర్వహిం చారు. తెలుగు సంప్రదాయాలను ప్రతిబిం బించేలా విద్యార్థుల 'వస్త్ర అలంకరణ' నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతో ఆకర్షించాయి. విద్యా ర్థులను ఉద్దేశించి పండుగలు సాంప్రదా యాలకు ,సంస్కృతిని, నాగరికతను, విజ్ఞానాన్ని అందించే వారదు లుగా కొనసాగుతు న్నాయని వారు వివరించారు. వారు మాట్లాడుతూ పండు గలు సాంప్రదా యాల కు ప్రతిరూపంగా , భవిష్యత్ తరాలకు విజ్ఞానాన్ని పంచే విధంగా ఉండాలని ఆయన వివరించారు .ఈ కార్యక్రమంలో ఏవో జక్రియా, అకాడమిక్ డీన్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ హరిత, రిహానా, సునీత, రాజేశ్వరి, శోభ, అమ్ములు, హరిత, సుజాత ,విద్యార్థులు పాల్గొన్నారు.



# పేదప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

**– మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం**

**– ఎంపీ పీడీ రంగయ్య పిలుపు**



కుందుర్పి, మేజర్ న్యూస్ : పేద ప్రజల సంక్షేమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అనంతపురం పార్లమెంట్ సభ్యులు, కళ్యాణ వర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమీపంలో సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి అధ్యక్షతన పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యతో పాటు వైస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో కుల, మత రాజకీయాలకతీతంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలను అవినీతి చోటు లేకుండా నిజమైన లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా వికలాంగ, వితంతు, వృద్ధాప్య లకు ఎక్కువ మొత్తంలో పింఛన్ సొమ్మును అందిస్తూ పేదప్రజల అభిమానాన్ని పొందుతున్న జననేత జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్ చేపట్టిన పాదయాత్రలో అనేక మందిప్రజల ద్వారా వారి సమస్యలను తెలుసుకుని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతిసంవత్సరం పింఛను పెంచుతూ పోతూ ఈ సంవత్సరం జనవరిలో 3000 రూపాయలు పెన్షన్ అందించడం రాష్ట్రప్రజలకు వరం అన్నారు. అలాంటి ముఖ్యమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి చేసుకోవడం మనందరి బాధ్యతన్నారు. జిల్లాస్థాయి అధికారిగా అనేక జిల్లాల్లో ప్రజలను కలిశానని పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ నెంబర్ అనేక రాష్ట్రాల్లో తిరిగిన తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వచ్చే ఎన్నికల్లో శాసనసభ్యులుగా పోటీ చేస్తున్న తనకు పార్లమెంట్ అభ్యర్థిగాపోటీ చేస్తున్న శంకరనారాయణల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. అనంతరం పెంచిన పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందించారు

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమల నాగరాజు, తహసీల్దార్ విజయకుమారి, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, మాజీ మంత్రి లక్ష్మీదేవమ్మా కోడలు వైసీపీ మహిళ నాయకురాలు చందనశివాజి, రాష్ట్రవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మండల సచివాలయ కన్వీనర్ రాము, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు డైరెక్టర్ నింగప్ప, వైస్ ఎంపీపీలు శ్రీలక్ష్మీఅజయ్ బాబు భీంరెడ్డి, మాజీ జడ్పిటిసిలు రాజగోపాల్, ఈరన్న కోఆప్షన్ సభ్యులు ముజిసాబ్, వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైయస్సార్ క్రాంతి పథకం ఏపిఎం హుస్సేన్ మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు పింఛన్ దారులు, మండల ప్రజలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ చైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో సోమవారం 20 వ రోజు కొనసాగింది. ఈ సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. ఈ సమ్మెకుజనసేన నాయకులు భవానీ శంకర్, నాగేంద్ర నజీర్,కాంగ్రెస్ మైనారిటీ రాష్ట నాయకులు దాదా గాంధీ, మద్దతు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డేటాఎంట్రీ ఆపరేటర్ బసవరాజు, వన్నురు స్వామి, సిఆర్పిలు నగేష్ , పుణ్యవతి, గోపాల్, రామాంజి నేయులు, ఎంఐఎస్ ముక్కన్న, సుగుణ,మండల్ లెవెల్ అకౌంటెంట్ వరలక్ష్మి , మల్లీశ్వరి, మెసెంజర్ అరుణ , పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీనీ నిలబెట్టుకున్న సీఎం జగన్

రాయదుర్గం టౌన్ న్యూస్ : ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులు, వితంతువులకు 3,000 రూపాయలు పెన్షన్ ఇచ్చి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాటని నిలబెట్టుకున్నారని పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ ఎంవి శారదా దేవి కొనియాడారు. సోమవారం తన డివిజన్ పరిధిలో వృద్ధులకు పెంచిన పింఛన్ సొమ్ము రూ.3000 కు పంపిణీ చేశారు. కౌన్సిలర్ తో పాటు పెన్షన్ లబ్ధిదారులు కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## బ్లూమూన్ పాఠశాలలో ముగ్గుల పోటీలు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని అనంతపురం జాతీయ రహదారి, ఎర్ర దొడ్డి గంగమ్మ మోరీ వద్ద నున్న బ్లూమూన్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్క రించుకొని సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గుల వేయడం జరిగింది. అనంతరం పోటీల్లో న్యాయ నిర్ణేతలు ముగ్గులను ఎంపిక చేయగా, విద్యా సంస్థల సెక్రటరీ శ్రీదేవి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగానే సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థు లకు విద్యాసంస్థల కార్యదర్శి శ్రీదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సురేం దర్ రెడ్డి, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మైనార్టీ నాయకులు..

తనకల్లు ,మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని గ్రామం సచివాలయం తనకల్లు -1 లో సోమ వారం వైఎస్సార్ పింఛన్ కానుక రూ. 3000 పంపిణీ కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకులు బిఎస్ నిజాం పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణి చేశారు.మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమా వధిగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెడుతూ ప్రజా పరిపా లనకు నాంది పలుకు తున్న వైకాపా ప్రభు త్వాన్ని మరోమారు దీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచి వాలయ వెల్ఫేర్ అసిస్టెం ట్ నాగరాణి, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి జగన్‌ను మరోసారి సీఎం చేద్దాం

**- ఉషశ్రీ చరణ్**

**-కార్యకర్తల్లో నూతన ఉత్సాహం**





**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నూతన ఇంచార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్ కి ఎమ్మెల్యే శంకర్నారాయణ సమక్షంలో నియోజకవర్గ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధిని కొనసాగించడానికి మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పెనుగొండ నియోజకవర్గ సమన్వయకర్త మంత్రి ఉషశ్రీ చరణ్ అలాగే గతంలో చంద్రబాబు పాలన ఎలా సాగిందో ఇప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన ఎలా సాగుతుందో ప్రజలు గమనించాలని మరో రెండు నెలలో ఎన్నికలు వస్తున్నాయని మీకు మీ కుటుంబానికి ఎవరు మంచి చేశారు ఆలోచించాలన్నారు నాలుగున్నరలుగా పేదల సంక్షేమం కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని పేదలు పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధంలో తాము పేదల పక్షాన ఉంటామని స్పష్టం చేశారు మంచి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఏ చిన్న తప్పు చేసిన మరో 5 ఏళ్లపాటు కష్టాలు అనుభవించాల్సి వస్తుందని సంక్షేమాన్ని అందించే క్రమంలో తాము కులము మతం వర్గము రాజకీయాలను చూడడం లేదని అర్హత ఉంటే చాలు ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వం ది ఎన్నికలు వస్తున్నాయని ప్రతిపక్షాలు రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉంటానే మన జీవితాలు బాగుపడతాయని మరోసారి వైసీపీని గెలిపించాలని అన్నారు. పెనుగొండ గడ్డ వైసిపి అడ్డా ఈరోజు నుండి తెదేపా నాయకులు ఎవరైనా సరే మా కార్యకర్తల జోలికి వచ్చిన వారి మీద దాడులు చేసిన ముందు ఉషశ్రీని దాటాలని వైసీపీ శ్రేణులు ముందు వారికి అండగా ఓ అక్కగా చెల్లిగా మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందు రక్షణ గోడలా ఉంటానని తెలుగుదేశం కవింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు ఖబర్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. పెనుగొండ నియోజకవర్గ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కౌన్సిలర్లు జగన్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విధ్వంసం.. అరాచకం.. ఇదీ జగన్ పాలన

**-విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బికే పార్థసారథి పెనుకొండ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ రైతుల అంశం.. విధ్వంసం అరాచకం.. ఒకరి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్లమంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి... రాష్ట్రాన్ని కూల్చేశాడన్నారు. రైతుకు ఉరి... ఇరిగేషన్ బలి, వ్యవసాయ శాఖను మూసేశారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడు. ధాన్యం రైతు దగా పడ్డాడు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతుల ఆత్మహత్యలు. అన్నదాత ఆక్రందన ఇది. జగన్ రికార్డులు ఏంటో తెలుసా.... రాష్ట్రాన్ని కౌలు రౌతు ఆత్మహత్యలో రెండో స్థానంలో.... రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో.. రైతు అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తెచ్చాడు. ధాన్యం కొనే వారు లేరు.... డ్రిప్ సబ్సిడీలు రావు... మద్దతు ధరకు మాటే లేదు. అన్నదాతకు బతుకే లేకుండా చేశాడు. ఈ రైతు ద్రోహి జగన్ ను రైతు లోకం క్షమించాలా అని ప్రశ్నించారు. ఈముఖ్యమంత్రి కి సాగు కష్టం, నీటి విలువ తెలుసా అన్నారు. మనం పట్టిసీమ కడితే నా మీద కోపంతో దాన్ని పాడుపెట్టాడు. బుద్దున్నోడు ఇలా చేస్తాడా. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదాట్లో కలిపేశాడు. జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువత. మన బిడ్డల జీవితాల్లో చీకట్లలో వున్నాయన్నారు. ఒక్క చాన్స్ అని ముద్దులు పెట్టి అధికారంలో కి వచ్చాడు. జగన్ పని అయిపోయింది. వైసీపీ 95 శాతం ప్రజా మద్దతు కోల్పోయింది. ఇది సర్వేల మాట అని, ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రజలు ముక్త కంఠంతో ఎపి హేట్స్ జగన్ అన్నారు. తన ఇంటి ముందు చెత్తను అటు ఇటు వేస్తూ బదిలీల పేరుతో చెత్త పాలిటిక్స్ చేస్తున్నాడు. జగన్ 175 మందిని మార్చినా.... వై సీ పీ ఓటమి తలరాతను ఎవరూ మార్చలేరు. ఇది సత్యం అని అతెలిపారు.

# శ్రీరామి రెడ్డి తాగునీటి కార్మికులతో చర్చలు విఫలం



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం నందు ఆలూరు పంప్ హౌస్ వద్ద శ్రీరామ్ రెడ్డి తాగునీటి కార్మికుల సమ్మె సోమవారంకు ఎనిమిదవ రోజుకు చేరుకుంది. కార్మికులకు రావలసినటువంటి బకాయి పడ్డ జీతాలు పిఎఫ్ మరియు గత ఒప్పందం ప్రకారం 3100 రూపాయలు పాత బకాయి సమస్యలను పరిష్కరించాలంటూ శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం కార్మికులు మోటార్లను బంద్ చేసుకొని సమ్మె బాట పట్టారు. దీంతో అనేక గ్రామాలకు నీటి సరఫరా ఆగింది.సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కళ్యాణదుర్గం పంప్ హౌస్ వద్ద గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈ ఈ జవహర్లాల్, డి ఈ శ్రీనివాసులు, జేఈ లావణ్య, సిఐటియు యూనియన్ నాయకులు మరియు తాగునీటి కార్మికుల మధ్య చర్చలు జరిగాయి, తాగునీటి కార్మికులు ఈరోజు సమ్మె విరమించి ప్రజలకు నీటి సరఫరా చేయాలని, రెండు మూడు రోజుల వ్యవధిలోనే జీతాలు వేస్తామని, డిఇ శ్రీనివాసులు తెలిపారు. అందుకు కార్మికులు కొంతమంది ఫేస్ వన్ కార్మికులకు నాలుగు నెలల జీతాలు వేశారని, ఫేస్ ఫోర్ రాయదుర్గం, కళ్యాణదుర్గం కార్మికులకు జీతాలు వేయకుండా డిఈ శ్రీనివాసులు కక్ష సాధింపులు చేస్తున్నారని, కార్మికుల మధ్య చిచ్చు పెడుతున్నారని కార్మికులు మండిపడ్డారు. దీంతో డిఈ శ్రీనివాసులు వివరణ ఇస్తూ సమ్మె చేయని కార్మికులకు జీతాలు వేసామని, సమ్మె చేస్తున్నటువంటి కార్మికులకు జీతాలు వేయలేదని యూనియన్ నాయకులతో తెలియజేశారు. అందుకు కార్మికులు ఐదు నెలల జీతాలు, బకాయి పడ్డ పిఎఫ్ మరియు పాత బకాయి 3100 రూపాయలు తమ ఖాతాలో జమ అయిన తర్వాతే మోటార్లను రన్ చేస్తామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, సిఐటియు నాయకులు దామోదర్, వన్నూరు స్వామి, రామాంజనేయులు, రమేష్, సంజప్ప, లక్ష్మీనారాయణ తాగునీటి కార్మికులు పాల్గొన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడుగా పరిశే సుధాకర్



**ధర్మవరం మేజర్ న్యూస్...** తెలుగుదేశం పార్టీ ధర్మవరం పట్టణ అధ్యక్షులుగా పరిశే సుధాకర్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. పరిటాల శ్రీరామ్ పాదయాత్ర ముగింపు రోజు నిర్వహించిన బహిరంగ సభలో పరిశే సుధాకర్ పట్టణ అధ్యక్షులుగా ప్రకటించారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీ సానుభూతిపరుడుగా ఉంటూ గత 10 సంవత్సరాల నుంచి పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. పార్టీకి చురుకైన నాయకుడిగా పనిచేయడంతో అధిష్టానం దృష్టిని ఆకర్షించారు. చేనేత వర్గానికి చెందిన పరిశే సుధాకర్ ఎన్నిక పట్ల చేనేత వర్గాలతో పాటు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సుధాకర్ టౌన్ బ్యాంక్ అధ్యక్షులుగా కూడా పనిచేసి బ్యాంక్ అభ్యున్నతిలో తమ వంతు కృషి ఎనలేనిది.

## జ్యోతులు,కలశాలతో అంగన్వాడీల వినూత్న నిరసన



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. అంగన్వాడి కార్యకర్తలు జ్యోతులు, కళాశాలు తల మీద ఎత్తుకొని స్థానిక వాల్మీకి సర్కిల్, నుండి అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, మీదగా గౌరవ వేతనం మాకొద్దు కనీస వేతనం కల్పించాలి అంటూ నినాదాలు చేస్తూ స్థానిక శివాలయంకు షిరిడి బాబా ఆలయం కు కలశాలు జ్యోతులు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 28 రోజులుగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చకుండా అంగన్వాడి కార్యకర్తలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఈ మూర?పు ముఖ్యమంత్రికి దేవుడు కనువిప్పు చేయాలని ప్రార్థించామన్నారు. మాపై ఎలాంటి చట్టాలు ప్రయోగించిన మా న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో చంద్రకళ, నాగరత్న, శోభ అనురాధ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముగ్గుల పోటీలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పుట్టపర్తికి చెందిన శ్రీ వాణి లో బ్లోసమ్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు శ్రీవాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్రాంతి పండుగ ఎంతో పవిత్రమైందని, ఈ పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు గంగిరెద్దులు విన్యాసాలు, హరిదాసు కచేరీలు వంటి ఎన్నో సంప్రదాయాలు ఉన్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని సోమవారం రోజున ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారిలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేసినట్లు ఆమె తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు కలలు సంప్రదాయాల పట్ల మొక్కువు పెంచుకొని భవిష్యత్తు తరాలకు వీటిని చేరవేయాలన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి మొదటి ద్వితీయ తృతీయ నోటు పుస్తకాలు, పెన్నులు అట్టలు, స్టీల్ బాక్సులు, జామెట్రీ బాక్సులు, విద్యార్థులకు బహుమతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి అపర్ణ అశ్విని, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సాదిక్ డ్రాయింగ్ టీచర్ పద్మ, మాధవి లత, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## వైసిపి సర్పంచ్ ఆంజనేయులు తమ్ముడు మృతి..

**- నివాళులర్పించిన ఎపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి**



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ మండల పరిధి దొడగట్ట గ్రామంలో వైసీపీ సర్పంచ్ ఆంజనేయులు తమ్ముడు రామాంజనేయులు అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకొన్న ఎపిఐఐసి చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. కుటుంబ సభ్యులను ఓదార్చే ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాదలూరు సర్పంచ్ హనుమంత్ రెడ్డి, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మురళి, డి హీరేహాల్ వైసీపీ మైనారిటీ నాయకుడు రెహమతుల్లా, నాగలాపురం అంజిరెడ్డి, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో వైయస్సార్సిపి మండల వాణిజ్య విభాగపు అధ్యక్షులు పెనుజూరి మహేష్ తల్లి పెనుజూరి శ్రీమతమ్మ అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్యే పి ఏ హరినాథ్ రెడ్డి ఎంపీపీ పి శ్రీధర్ రెడ్డి జెడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి పేనుజూరి మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి భౌతికఖాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అదేవిధంగా గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ పార్వతీ పతంజలి ఎంపిటిసి నీలూరి పద్మావతి ఈశ్వర్ డీలర్ పసల నాగభూషణం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లికార్జున అగ్రహారం బాబు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### సాగు చేసుకుంటున్నాం...

## పట్టాలు మంజూరు చేయండి

### - స్పందన కార్యక్రమంలో రైతుల వినతి



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామనాథపురం రెవె న్యూ గ్రామంలో గత 20 సంవత్సరాల నుంచి సొత్రియం భూములను సాగు చేసుకుంటు న్నామని అయితే మాకు ఇంతవరకు ప్రభు త్వం పట్టాలు మంజూరు చేయలేదని రామ నాథపురం రైతులు రైతులు సోమవారం స్పందన కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మేము గత కొన్ని సంవత్స రాలుగా సొత్రియం భూములను పంటల సాగు చేసుకుంటూ జీవనం సాగుతు న్నామని అయితే మాకు ఇంతవరకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయలేదని రైతులు వాపోయారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న వారు పట్టించుకోని పాపాన్ని పోలేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం



తనకల్లు ,మేజర్ న్యూస్ : భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా తనకల్లు మండలం నుంచి సావిత్రి బాయి పూలే అవార్డుకు ఎన్నికైన సతీష్ కుమారి, గౌసియా, సుబ్బర త్నమ్మలకు యూ టీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కదిరి ఎన్జీవో హోం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా డీఈఓ మీనాక్షి, డిఎస్పి శ్రీలత పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓ2 సంపూర్ణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయ చంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి తాహిర్, జిల్లా కోశాధి కారి శ్రీనివాసులు తనకల్లు మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్, ప్రధాన కార్య దర్శి ఖాజాముద్దీన్ పాల్గొన్నా రు.

## మృతదేహంవద్ద నివాళి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లికి చెందిన వైసిపి కార్యకర్త బోజప్ప అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పూల శ్రీని వాసులు రెడ్డి మృతుని గ్రామానికి వెళ్లి ఘన ని వళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీసీ డైరక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ హైటెక్ రమణ, శ్రీధర్ రెడ్డి, కల్లీపల్లి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ రమణ, ఏ.రామాంజ నేయులు, ఖాసిం, బాబు, పోలీస్ చిన్న రెడ్డెప్ప తదితరు లున్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్ధారెడ్డి పరామర్శ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తలమర్లవాండ్ల పల్లీ పంచాయతి దేవిరెడ్డిపల్లి యందు వైసిపి కార్యకర్త బోజప్ప సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి మృతుని గ్రామానికి వెళ్లి నివాళు లర్పించి, పరా మర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ



రమణా రెడ్డి, కన్వీనర్ బట్టి హైదర్వలి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణం, సింగల్ విండో డైరెక్టర్ ఆధి మూర్తి, బీసీ డైరెక్టర్ శంకర్, జే.సి.యస్ కన్వీనర్ రాజశేఖర్,మణి, ఉన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం యుటిఎఫ్ వారి సౌజ న్యంతో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. సులభ పద్ధతిలో అత్యున్నతమైన గ్రేడింగ్ సాధించడం కొరకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని అందులో విద్య వైద్యం కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందన్నారు. అందులో భాగంగానే ఈరోజు పేద విద్యా ర్థులకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా స్టడీ మెటీరియల్ను ఇవ్వడం జరుగు తోందని తెలియ జేయడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని వ్యాఖ్యా నించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ పేద పిల్లల అభ్యున్నతి కోసం రోటరీ క్లబ్ వారు ముందుకు రావడం చాలా సంతోషించదగ్గ పరిణామమని వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఎస్టియు జిల్లా గౌరవాధ్యక్షుడు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు సమాజ ప్రగతికి దోహదపడేలా ఉన్నా యని కార్యక్రమాన్ని మరింత విస్తృతప రచాలని సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు మురళి, వెంకటరా మిరెడ్డి, షఫీలు పాల్గొన్నారు.

## అవ్వ, తాతలు, వితంతువులకు పెన్షన్ ఒక వరం



అగళి మేజర్ న్యూస్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక ను లబ్ధిదారులకు ఎంపీపీ రేణుక కామరాజు సోమవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంపీపీ రేణుక కామరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ పెన్షన్ కానుక వయస్సు మీరిన వయోవృద్ధులకు, భర్తలను కోల్పోయి జీవితాల్ని భారంగా నెట్టుకొస్తున్న వితంతువులకు ఒక వరమన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ మొదటి సంవత్సరం 2250 రూపాయలతో మొదలుపెట్టి అది ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెంచుకుంటూ నాలుగో సారి 3000 రూపాయలు పెంచుతూ ఇచ్చిన మాట ను నిలబెట్టుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు . నళిని రంగే గౌడ్ మాట్లాడుతూ అగళి మండలానికి మొత్తం 5441 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ 1.60 కోట్లు పింఛన్ల రూపంలో ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది జనవరి నెలలో కొత్తగా పింఛన్లు 80 దాకా మంజూరు అయ్యాయి అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నీ కొనసాగాలంటే మళ్ళీ వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం మనందరికీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక కామరాజు,నళిని రంగే గౌడ్ రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పోరేషన్ చైర్ పర్సన్, సర్పంచులు లక్ష్మమ్మ, రామకృష్ణప్ప,ముద్ద రాజు వైకాపా నాయకులు భోజే గౌడ, తొనసనపల్లి లలితమ్మ, ఎంపీడీవో రవి ప్రసాద్,వైయస్ ఎంపీపీ గాయత్రి హెమంత రాజు,జెసిఎస్ 2కన్వీనర్ శివన్న, లెక్చరర్ హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

తనకల్లు, మేజర్ న్యూస్ :
మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో సరస్వతి విద్యా మందిరం నందు సోమవారం చైర్మన్ సనత్ కుమార్ కరస్పాండెంట్ నరేష్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విభిన్న ఆకృతల ముగ్గులు వేసి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ముగ్గులతో సందడి చేయడం జరిగింది. ముగ్గుల, గొబ్బెమ్మలు, భోగి మంటలు, గంగిరెద్దు హరిదాసు లాంటి విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులకు భోగిపండ్ల కార్యక్ర మము అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కరస్పాం డెంట్ నరేష్ మాట్లా డుతూ పురాతన సంస్కృతలను నేటి తరం పిల్లలు మరిచిపోకూడదు అని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ముగ్గుల పోటీలలో మన యొక్క సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేస్తూ ముగ్గులు వేయడం అనేది పురాతన నాటి సాంప్రదాయమని ఈ సాంప్రదాయాన్ని నేటి తరం పిల్లలు విస్మరిస్తుండడంతో వాటిని గుర్తు చేస్తూ పాత కొత్త సాంప్రదా యాలు కళలు నేటి తర విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కళలు సాధించే విధంగా తోడ్పాటు చేయడం మా విద్యా సంస్థ యొక్క బాధ్యత అన్నారు. అనంతరం ముగ్గులు పోటోలు విజేతలు నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపా ధ్యాయలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జీతాలు చెల్లించాలంటూ స్వచ్ఛభారత్ కార్మికుల నిరసన



ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస్ : స్వచ్ఛభారత్ కార్మికులకు పంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న. జీతాలను వెంటనే చెల్లించాలని, సోమవారం సిఐటియు నాయకులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛభారత్ కార్మికులకు. 13 నెలలు జీతాలు పెండింగ్లో ఉన్నపట్టించుకోని అధికారులు. పంచాయతీ కార్మికులకు. 8 నెలల జీతాలు పెండింగ్లో ఉన్న. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు..సెక్రటరీ జీతాలు పెట్టేందుకు మండలంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయప్ప పోరాటాల శ్రీరాములు మాట్లాడుతూ జీతాలు ఇవ్వండి మహాప్రభో అంటూ అనేక పర్యాయాలు అధికారుల ముందు గోడు వెళ్ళబోసుకున్న కార్మికులకు జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుసరైంది కాదని వారు మండిపడ్డారు.తక్షణమే పెండింగ్ జీతాలను చెల్లించాలని ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంజినప్ప, స్వచ్ఛ భారత్ కార్మికులు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## రేపు అగళిలో ఉచిత కంటి వైద్య శిబిరం



అగళి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అగలి జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో బుధవారం శంకర ఆస్పత్రి బెంగళూరు వారిచే ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. శిబిరం బుధవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అగళి లో ని ఆర్డిటి బిల్డింగ్ హైస్కూల్ నందు జరుగును. కావున కంటి సమస్య ఉన్న వారు స్నానం ఆచరించి, ఆధార్ కార్డు నకలు కాపీ తో పాటు, 2 పాస్ ఫోర్డ్ సైజ్ ఫోటోలు, 2 ఫోన్ నెంబర్లతో వచ్చి శిబిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ ఉమేష్ కోరారు.

# పెనుకొండ కోటపై వైకాపా జెండాను మరోమారు ఎగురవేస్తాం..

## భారీగా తరలిన గోరంట్ల శంకరన్న సేన

గోరంట్ల, మేజర్ న్యూస్ : పెనుకొండ కోటపై మారుమారు వైకాపా జెండాను ఎగురవేసి మంత్రి ఉషశ్రీ చరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పలువురు వైకాపా నాయకులు అన్నారు. ఇటీవల పెనుకొండ నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్‌గా శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్‌ను ప్రకటించడం జరిగింది. ఆమె పెనుకొండ నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నారాయణ నివాసంలో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి గోరంట్ల మండలం నుండి పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు సొంత వాహనాలను ఏర్పాటు చేసుకొని తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గంలో శంకర్‌నారాయణ ప్రోత్సాహంతో నియోజకవర్గంలో మరోసారి వైకాపా జెండాను





ఎగురవేస్తామని ఈ రాష్ట్రానికి మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. శంకర్‌నారాయణ జిందాబాద్, ఉషశ్రీ చరణ్ జిందాబాద్, జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరోజా నాగేనాయక్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూరుల్లా, సింగల్‌విండో అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్, శంకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, నాగభూషన్‌రెడ్డి రంగారెడ్డి, సమరసింహారెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, తులసి, గంగంపల్లి నాగభూషణ్ రెడ్డి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


# జగన్ పాలనలో వ్యవసాయం విధ్వంసానికి గురైంది..

- రైతులు, నిరుద్యోగుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు..
- రాజధాని ఏది అంటే చెప్పుకోలేని దుస్థితికి తెచ్చారు..
- ప్రజల రక్తాన్ని పిలుస్తున్న జగన్ ఇంటికి వెళ్లక తప్పదు..
- ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత..

**అనంతపురం బ్యూరో, మేజర్‌న్యూస్:**

సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలు ఇబ్బంది పడినప్పటికీ అతి ఎక్కువగా ఇబ్బంది పడింది రైతులేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ముఖ్యంగా రైతు సమస్యలపై ఈ నాలుగేళ్ల 9 నెలల పాటు పూర్తి నిర్లక్ష్యం వహించారన్నారు. కనీసం ఏ ప్రాంతంలో కూడా మంచి పంటలు తీసుకున్న పరిస్థితి కనిపించలేదన్నారు.. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ముఖ్యంగా రాయలసీమ ప్రాంత రైతులు సీఎం జగన్ పాలనలో తీవ్ర మోసానికి గురయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కలిపి ఇచ్చే 15వేల రూపాయలతోనే మొత్తం అంతా ఏదో ఉద్ధరించినట్టు ప్రచారం చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతివృష్టి అనావృష్టితో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ రైతులు పంటలు నష్టపోయారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడమే కాకుండా దానికి సరైన నిధులు కేటాయించకుండా ద్రోహం చేశారన్నారు. ఫలితంగా నాలుగేళ్ల పాటు మంచి వర్షాలు వచ్చినప్పటికీ నీటి నిల్వ చేసుకోలేని దుస్థితి ఏర్పడిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని పేరూరు ప్రాజెక్టుకు వర్షం కారణంగా నీరు వస్తే దానిని పంటలకు ఇవ్వలేకపోయారన్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టులను అధోగతి పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నిరుద్యోగుల విషయంలో ఈ ప్రభుత్వం వ్యవహరించిన తీరు అత్యంత దారుణం అన్నారు. కనీసం చెప్పుకోదగ్గ విధంగా అనంతపురం జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. రాయలసీమ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాప్తాడు విషయానికొస్తే వచ్చిన జాకీ పరిశ్రమ కూడా వెళ్లగొట్టారని ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యేల తీరు కారణంగా కియా పరిశ్రమ



కూడా ఒకానొక దశలో వెనక్కి వెళ్లిపోయే పరిస్థితి కూడా వచ్చిందన్నారు. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగుల్ని, అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు ఇలా అన్ని వర్గాల వారిని రోడ్డెక్కే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. విద్యుత్ ఛార్జీలు, పన్నుల పేరుతో ప్రజల రక్తాన్ని జగన్ పీల్చివేశారన్నారు. కేవలం నవరత్నాలు అన్న సాకు చూపి ప్రజలను ఎన్ని రకాలుగా దోపిడీ చేయాలో అన్ని రకాలుగా చేశారన్నారు. చేసింది ఏమీ లేకపోయినా ప్రజల భూముల్లో జగన్ బొమ్మలు వేయడం టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లకు వైసీపీ రంగులు వేయడం వంటి చర్యలకు పాల్పడుతూ జనంలో మరింత పలుచన పడిపోయారని విమర్శించారు. మరో మూడు నెలల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ప్రజా రాజధానిని నిర్మించి తీరుతుందని ఆమె స్పష్టం చేశారు. వైసీపీ నిర్వహిస్తున్న సర్వేల్లో కూడా వారికి వ్యతిరేకంగా ఫలితాలు వస్తున్నాయని ఇప్పటికే ఎమ్మెల్యేలంతా పార్టీని విడిచి వెళ్లిపోతున్నారని 2024లో వైసీపీ కనుమరుగు కావడం ఖాయమని సునీత అన్నారు. ఈ సమావేశంలో తెదేపా కన్వీనర్లు జింకా సూర్యనారాయణ, ముత్యాల రెడ్డి, పోతలయ్యతో పాటు నారాయణస్వామి, క్లస్టర్ ఇంచార్జీలు రాగే మురళి, పామురాయి రఘు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్వీప్ కార్యక్రమం ద్వారా ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలి

### – జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి మేజర్ న్యూస్: స్వీప్ కార్యక్రమం ద్వారా ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన స్వీప్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం స్థాయి వరకు ప్రజలను ఎన్నికల ప్రక్రియతో అనుసంధానం చేసేందుకు సమాచారం అవగాహన ప్రేరణ సదుపాయాలు కల్పించడం, తద్వారా ప్రజల నైతిక బాధ్యతగా భావించి ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు స్వీప్ నీ మార్పులతో మరింత బలోపేతం చేయడమే పై కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు ఎలా వేయాలి ఏ విధంగా నమోదు అవుతుంది అనే విషయాలను ప్రత్యక్షంగా అవగాహన కల్పించుకోవలసినదిగా తెలిపారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండ య్య, జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ ఐ శివ రంగ ప్రసాదు పాల్గొన్నారు.

## చెత్త తరలింపును అడ్డుకున్న కార్మికులు..

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని వార్డు లలో పేరుకుపో యిన చెత్తను జెసిబిలతో ఎత్తడానికి ప్రయత్ని స్తుండగా మున్సిపల్ కార్మికులు, ఔట్సో ర్సింగ్ ఉద్యోగులు అడ్డుకున్నారు. వారం రోజులుగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గత ఎన్ని కల సమయంలో జగన్మో హన్ రెడ్డి సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీలు అమ లు చేయాలని కార్మి కుల డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి అధి కారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలకు పైగా కావస్తోందని, ఇచ్చిన హామీలను నేటికీ అమలుపరచడం లేదని, డిమాండ్ల పరిష్కారానికి చర్చల పేరుతో సమయాన్ని కాలయాపన చేస్తున్నారన్నారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభు త్వం దిగి వచ్చే దాకా ఆందోళన పోరాటం కొనసా గిస్తా మని హెచ్చరిం చారు. ఏఐటీయూసీ నాయ కులు గుండ్రాళ్ళ నాగ రాజు, తంగేడు కుంట సూరి,జూటూరు కృష్ణ ప్రసాద్ బాబు, శంకర, దాసరి శ్రీనివా సులు, తంగే డుకుంట గంగా ద్రి , జూటూరు శ్రీనివా సులు, కొమ్ము శ్రీనివా సులు, కార్మి కులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# సామాజిక సాధికారిక బస్సుయాత్ర.. ఓట్ల యాత్రే..

**- విలేకరులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**
**- జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికారిక బస్సు యాత్ర కేవలం ఓట్ల యాత్రెనని, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీలను ఉద్ధరించింది ఏమీ లేదని జనసేన పార్టీ ఉరవకొండ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ విమర్శించారు. సోమవారం గౌతమ్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. పార్టీలో ఉన్నతమైన పదవులు తమ సామాజిక వర్గానికి కట్టబెట్టి, ఎలాంటి నిధులు, విధులు లేని కనీసం కుర్చీలు కూడా లేని కార్పొరేషన్ పదవులను బడుగు బలహీన వర్గాలకు అంటగట్టారని మండిపడ్డారు. బడుగు బలహీన వర్గాల పేరుతో సామాజిక సాధికారిక బస్సు యాత్ర చేపట్టే అర్హత వైకాపాకు లేదని సూచించారు. ఎన్నికల సమయంలో బడుగు బలహీన వర్గాలతో పాటు మైనార్టీల నుంచి ఓట్ల రూపంలో మభ్య పెట్టేందుకే సాధికారక బస్సుయాత్ర చేపట్టినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన నాలుగున్నరేళ్ల పాలనలో ఎప్పుడైనా ప్రజల్లోకి వచ్చారా అని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. తన నివాసానికి కూత వేట దూరంలో ఉన్న సమావేశాలకు పరదాలు వేసుకొని హాజరవుతున్నారని, అధికార పార్టీ ఎమ్మెల్యేలను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు గడపవద్దనే నిలదీస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జాడ కనిపించడం లేదని, పరిశ్రమలు రాక నిరుద్యోగ యువత ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీరా వర్షాభావంతో వరుస కరువులకు దెబ్బతిన్న రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని ఆక్రోషించారు. జనవరి ఏడవ తేదీన సామాజిక సాధికార బస్సు యాత్ర లో భాగంగా కొంతమంది వైకాపా రౌడీ మూకలు విలేకరుల మీద దాడి చేయడం హేయమైన చర్యఅని విమర్శించారు. మీడియా మీద దాడి చేసి రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛను, భావ ప్రకటన హక్కును కాలరాస్తున్నా రని, అధికార పార్టీ దురాగతాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. సామాజిక సాధికారిక బస్సుయాత్ర లోనే బలహీన వర్గాలకు చెందిన పత్రికా విలేకరులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని, ఈ దాడి పట్ల అధికార పార్టీ వెంటనే స్పందించాలని కోరారు.

# మున్సిపల్ కార్మికుల కాళ్లు మొక్కి.. కడుపులపై కొడతావా.?

**- ఇంజనీరింగ్ కార్మికులు కనపడలేదా..?**

**-కార్మికులకు కనీస వేతనాలు చెల్లించే వరకూ పోరాటం**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్..**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** 'నగరాలు సుందరీకరణగా ఉండాలన్నా, ప్రజలు ఆరోగ్యంగా తిరగలన్నా మున్సిపల్ కార్మికులు అందిస్తున్న సేవలే ప్రధాన కారణం. అలాంటి కార్మికులకు న్యాయం చేయాల్సింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టనట్లు ఉంది. మున్సిపల్ కార్మికులు అలుసుగా భావించడం ప్రభుత్వానికి మంచిది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ గేటు ఎదుట రోడ్డుపై బైటాయించి తమను రెగ్యులరైజ్ చేసి కనీస వేతనాలు చెల్లించాలని నిరసన తెలిపారు. వీరి నిరసనలకు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.నాగేంద్ర కుమార్, సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్వి.నాయుడు తదితరులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు లేకుండా ప్రభుత్వం నడవగలదా అంటూ ప్రశ్నించారు. 14 రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించుకుండా ప్రభుత్వం పట్టనట్లు ఉందన్నారు. చర్చల పేరుతో ఏ ఒక్క డిమాండ్‌ను అమలు చేయకుండా సమ్మె విరమింప జేయాలని చూడటం సరికాదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్మికులు అడుగుతు న్నది న్యాయమైన కోర్కెలే అని గొంతెమ్మ కోర్కెలేమి కాదన్నారు. తక్షణమే కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్మికులు తలుచుకుంటే ప్రభుత్వానికి సాగనంపడం ఖాయమన్నారు. సమస్యలు పరిష్కరిస్తే సరి లేకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు ఎర్రిస్వామి, తిరుమలేష్, ఆంజనేయులు, మల్లికార్జున, రాయుడు, వన్నూరప్ప, జగదీష్, ఓబుళపతి, సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజా, నగర అధ్యక్షులు శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకులు ఆది, ఆజాంబాషా పాల్గొన్నారు.

# హామీల అమలులో జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా విఫలం

**- స్థానికేతరుడు నేను కాదు నీవు..**

**- ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిపై ధ్వజమెత్తిన పల్లె**

పుట్టపర్తి మేజర్ న్యూస్:ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలం అయ్యారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం అయిన పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి 731 హామీలు ఇచ్చారని గత ఐదేళ్ల కాలంలో 621 హామీలు అమలు చేయలేదన్నారు. 2024 ఎన్నికలకు ముందు మద్యపాన నిషేధం అమలు చేసి ఎన్నికలకు వస్తానని చెప్పి, వివిధ రకాల సొంత బ్రాండ్లతో 36 వేల కోట్ల రూపాయలు అర్జించారన్నారు. పేదలకు 26 లక్షల గృహాలు నిర్మిస్తానని హామీ ఇచ్చి వేల సంఖ్యలో కూడా పూర్తి చేయలేకపోయారని, కేంద్రం ఇచ్చిన నిధులతో జగనన్న కాలనీలు నిర్మించుకున్నారన్నారు. జగన్ తన పాలనలో రైతులకు పూర్తిగా అన్యాయం చేశారని, 3,500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. జగన్ పాలనలో అన్ని రకాల వస్తువులపై ధరలు పెరిగాయని, అంగన్వాడి మరియు మున్సిపల్, ఆశ వర్కర్లకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అధికంగా ఇస్తానని చెప్పి మోసం చేయడంతో అన్ని వర్గాలు రహదారి మీదికి వచ్చాయన్నారు. అన్యాయాలు, అరాచకాలు, అక్రమాలతో ప్రజలకు జగన్ నరకం చూపించాడన్నారు. తనకు 25 మంది ఎంపీలను ఇస్తే కేంద్ర మెడలు ఉంచి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి కేంద్రం వద్ద సాష్టాంగ నమస్కారం చేశాడు అన్నారు. తన కేసుల మాఫీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను మంట కలిపాడన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా వాళ్ళ కడుపు కొట్టారన్నారు. జాబ్ క్యాలెండర్ ద్వారా 2.30 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి యువతకు చేపల, మటన్ మార్కెట్ లో ఉద్యోగాలు ఇచ్చారన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాతో పాటు పుట్టపర్తి నియోజకవర్గం తనకు ఆస్తులు ఉన్నాయని, పుట్టపర్తిలో తనకు ఓటరు గుర్తింపు కార్డు ఉందని, నల్లమాడ మరియు పుట్టపర్తి నియోజకవర్గాలలో ఎమ్మెల్యేగా ఆరు దఫాలుగా పోటీ చేశానని ఇప్పటికీ తనను నాన్ లోకల్ అని చెప్పడం నీకు సరైనది కాదని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అనంతపురంలో జన్మించారని హైదరాబాదులో చదువుకొని ఉద్యోగం పొందారని, మీ నాన్న తాతలు నల్లమడ మండలంలో పుట్టి ఉండవచ్చును అన్నారు. నీవు నాన్ లోకల్ అని నేను నాన్ లోకల్ కాదని పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.



# బిజెపి మండల నూతన అధ్యక్షుడిగా సజ్జల వెంకటేష్



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా సజ్జల వెంకటేశుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి జిల్లా నాయకులు మల్లారెడ్డి, సంది రెడ్డి శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పిలో సోమవారం నాడు బిజెపి విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బిజెపి జిల్లా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గంలో మండల అధ్యక్షులుగా సజ్జల వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా వడ్డే కిష్టప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా రెండు పర్యాయాలు పనిచేసిన సజ్జల వెంకటేష్ దివ్యాంగుడైన పార్టీ ఇచ్చిన కార్యక్రమాలలో పార్టీ సిద్ధాంతాన్ని అనుకరిస్తూ చురుగ్గా పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ నాయకులతో మంచి సంబంధాలు కలిగిన వెంకటేష్ కరోనా కష్టకాలంలో మండలములో బిజేపీ తరుపున అనేక గ్రామాలలో తిరుగుతూ ప్రజలకు కూరగాయలు, పండ్లు, జర్నలిస్ట్ మిత్రులకు నిత్యవసర సరుకులు అందించడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపుమేరకు అనేక ఉద్యమాలను నిర్వహించిన విద్యావంతుడు వెంకటేష్ మండల అధ్యక్షులుగా ఎన్నికవ్వటంపట్ల బిజెపి జిల్లా నాయకులు కేరకెల భాస్కర్, ఆదినారాయణ, రవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం పార్టీ కార్యక్రమాలు విస్తృత పరుస్తామని జిల్లా రాష్ట్రస్థాయి కమిటీల పిలుపుమేరకు మండల స్థాయి కార్యకర్తలను కలుపుకొని కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తన ఎన్నికకు సహకరించిన జిల్లా, తాలూక బీజేపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి సర్పంచ్ తమ్ముడు మృతి...



డి హిరేహల్, మేజర్ న్యూస్ : డి.హిరేహాల్ మండలం పరిధిలోని దోడగట్ట గ్రామ పంచాయితీ సర్పంచ్ పెద్ద ఆంజినేయ సొదరుడు రామంజినేయులు ఆనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు రామంజినేయులు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళుర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలి అని చెప్పారు. మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి, కల్యం సర్పంచ్ నాగరాజు మరియు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9 నుండి 18 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు -డిఈవో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, యాజమన్య పాఠశాలలకు ఈనెల 9 నుండి 18 వరకు సంక్రాంతి సెలవులను ప్రభుత్వం ప్రకటించినట్లు డిఈవో వి.నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యా క్యాలెండర్ నియమ నిబంధనల తప్పక పాటించాలని ఆయన తెలిపారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న ఆ పాఠశాలల్లో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డిఈవో తెలిపారు.

## మోసం చేసిన సీఎం జగన్‌కు గుణపాఠం తప్పదు

**- సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన భవాని రవికుమర్**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేసిన సీఎం జగన్‌కు గుణపాఠం తప్పదని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమర్ హెచ్చరించారు. కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల చేపట్టిన సమ్మెకు సోమవారం భవాని రవికుమర్ మద్దతు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులకు మోసం చేయాలని చూస్తే సహించేది లేదని భవాని అన్నారు.

### ఎస్మా చట్టంతో అంగన్‌వాడీ ఉద్యమాన్ని అణచివేయలేరు..

అంగన్‌వాడీల ఉద్యమాన్ని అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం ప్రభుత్వ దుర్మార్గపు చర్యకు నిదర్శనమని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, పొదిలిబాబు రావు మండిపడ్డారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీల సమ్మెకు వారు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వారి సమస్యల పరిష్కారానికి ఎంతటి పోరాటాలను చేసేందుకైనా వెనకాడబోమ్మన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, సిద్ధూ, దేవ రాయల్, నౌషాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.





## ఆంధ్రప్రదేశ్ మషాయక్ బోర్డ్ 2024 డైరీ ఆవిష్కరణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని మషాయక్ బోర్డు కార్యాలయంలో సయ్యద్ షాజ్ జకావుద్దీన్ హుసేని సాహెబ్ ఆదేశాల మేరకు 2024 డైరీ ని మషాయాక్ బోర్డ్ సోమవారం ఆంధ్రప్రదేశ్ కర్ణాటక ఇంచార్జ్ అబ్దుల్ మాలిక్ ముఖ్య అతిథులుగా విచ్చేసి డిస్టిక్ ఇంచార్జ్ ఎస్ అలీ డిస్టిక్ ప్రెసిడెంట్ రోషన్ జమీర్ ఖాద్రి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ మషాయక్ బోర్డ్ డిస్టిక్ ప్రెసిడెంట్గా ఆన్లైన్ లో పొందుపరచడం జరిగిందని, దానిని హర్షిస్తూ జరగబోయే మషాయిక్ బోర్డు కమిటీ సమావేశాలు , మషాక్ బోర్డ్ పనులను వేగవంతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని మషాయక్ బోర్డ్ అంటే ఒక ముస్లిం కమ్యూనిటీకి చెందినది కాదన్నారు. ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. ప్రతి గ్రామం నుంచి జిల్లా మండల రాష్ట్ర స్థాయి వరకు మసాజ్ బోర్డు కమిటీ సభ్యులు పనిచేస్తున్నారని మసాజ్ బోర్డు సిద్ధాంతం మానవసేవే మాధవ సేవ అని సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆన్లైన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గా రోషన్ జమీర్ ఎన్నిక కావడంపై కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే వైస్ ప్రెసిడెంట్ గా సలీం భాష ఖాద్రి ను నియమించారు. ఈ కార్యక్రమంలో మైనుద్దీన్ బాంగి అబ్బాస్ ఖాదిరి, సలీం షా ఖాదిరి, కాజా మొహిద్దిన్ షా ఖాదిరి, గౌస్ మొహిద్దిన్ షా ఖాదిరి, కరీముల్లా షా ఖాదిరి ,ఆయతుల్లా షా ఖాదిరి, గౌసుల్లా షా ఖాద్రి, ఫజ్జుల్ భాషా ఖాదిరి , హిదాయతుల్లా షా ఖాదిరి, కుతుబుద్దిన్ షా ఖాదిరి మహమ్మద్ సుహేల్ షా ఖాదిరి ,అయాన్ భాషా ఖాదిరి, మహమ్మద్ రఫీ, హామద్ షా ఖాదిరి, మషాయాక్ బోర్డ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో
## మోటార్లకు మీటర్లు.. రైతులకు ఉరితాళ్లు

**-పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ప్రజా రాజధానిని నిర్వీర్యం చేసిన దుర్మార్గుడు జగన్ అని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి పేర్కొన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు అని పార్థసారథి అన్నారు. వ్యవసాయ శాఖను మూసేశారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడు. ధాన్యం రైతు దగా పడ్డాడు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతుల ఆత్మహత్యలు. అన్నదాత ఆక్రందన ఇది. జగన్ రికార్డులు ఏంటో తెలుసా, రాష్ట్రాన్ని కౌలు రౌతు ఆత్మహత్యలో రెండో స్థానంలో రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో రైతు అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తెచ్చాడు. ధాన్యం కొనేవారు లేరని, డ్రిప్ సబ్సిడీలు రావని, మద్దతు ధరకు మాటే లేదన్నారు. అన్నదాతకు బతుకే లేకుండా చేశాడు. జగన్ రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్ ను నాశనం చేశాడు. ఈ ముఖ్యమంత్రికి సాగు కష్టం, నీటి విలువ తెలుసా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వంలో పట్టిసీమ కడితే చంద్రబాబు మీద కోపంతో దాన్ని నాశనం చేశాడు. బుద్ధున్నోడు ఇలా చేస్తాడా అంటూ మండిపడ్డారు. జగన్ పాలనలో ప్రధాన బాధితు లు ఒక్క డిఎస్సీకి దిక్కు లేదు. పోలీసుల ఉద్యోగాలు భర్తీ కాలేదు. పెట్టుబడులు లేవు. మనం ఉద్యోగాలు తెచ్చాం, జగన్ గంజాయి తెచ్చాడు. మనం ఇచ్చినవి టీచర్ ఉద్యోగాలు జగన్ వి వాలంటీర్ ఉద్యోగాలు, మటన్ మార్ట్ ఉద్యోగాలు అంటూ ఏద్దేవా చేశారు. చివరిగా ఇక్కడే ఇల్లు కట్టుకున్నా అమరావతే రాజధాని అన్నాడు అధికారంలోకి రాగానే మూడు రాజధానులు అంటూ మార్చాడని, ఇటువంటి తరుణంలో జగన్ 175 మందిని మార్చినా వైసీపీ ఓటమి తలరాతను ఎవరూ మార్చలేరరని ఇది సత్యం అన్నారు.

## రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడిగా నారాయణ..

తనకల్లు, మేజర్ న్యూస్ : రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులుగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బొడ్డుగొల్ల నారాయణ ఎంపిక కావడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండ లంలో విద్యార్థి దశ లోనే అనేక ఉద్య మాలు పాల్గొని కుల వివక్షతకు, రెండు గ్లాసుల పద్ధతికి వ్యతి రేకంగా తన గళాన్ని వినిపించి మండలంలో గుర్తింపు పొందాడు. ఎమ్మార్పీఎస్ లో కీలక నాయకుడిగా ఎదిగి అనేక సమస్యల పైన యువతతో కలిసి ఉద్యమాలు చేశాడు. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో అగ్ని ప్రమా దంలో దాదాపు 250 ఇళ్లు కాలిపోయాయి. అప్పట్లో పంచాయతీ వార్డు మెంబర్గా ఉన్న నారాయణప్ప, గ్రామ ప్రజలను యువతను కలుపుకొని ఉద్య మాలు, రిలే నిరాహార దీక్షలను కూడా ముం దుండి చేపట్టి అప్పటి గృహ నిర్మాణ శాఖా మంత్రికి కాలనీ సమ స్యలను తీసుకెళ్లి దాదాపు 150 ఇండ్లు మంజూరు చేయిం చడంలో చొరవ చూపా రన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషితో పాటు విద్యా ర్థులకు పుస్తకాలు దుస్తులు పంపిణీ లాంటి సేవా కార్యక్ర మాలు చేసే వ్యక్తికి రాష్ట్రస్థాయి పదవి లభించడం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది మండలానికి మంచి పేరు తేవాలని మండ ల ప్రజలు తెలిపారు.



## కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను విధులనుంచి తొలగించి కోట్ల రూపాయల విద్యార్థుల సొమ్మును కాపాడాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ కార్గ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయిస్వామి మాట్లాడుతూ కె ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో 535 మంది విద్యార్థులు చేరితే ఒక్కో విద్యార్థి నుండి 1000 రూపాయలు చొప్పున 5 లక్షల 36వేల రూపాయలు ఫీజులు వసూలు చేసి ప్రభుత్వ ఖాతాకు జమ చేయలేదని తెలిపారు. ఉన్నత అధికారుల అనుమతి లేకుండా కళాశాలలో సీసీ కెమెరాలు అమర్చడానికి ప్రిన్సిపల్ పదవి కాలంలో దాదాపు 50 లక్షలు రూపాయలు ఖర్చు చేశారని, ఇందులో రూ. 20 లక్షల వరకు అవినీతి జరిగిందని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధి పేరుతో వివిధ రకాల పనుల కోసం కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి అనే వ్యక్తికి దాదాపు కళాశాల డబ్బుల నుంచి 40 లక్షల రూపాయలు డ్రా చేసి చెల్లించారని, దీనికి ఎటువంటి లెక్కలు లేవన్నారు. కళాశాల అనుబంధంగా ఉన్న హాస్టల్ విద్యార్థులు ఉండడానికి ఒక విద్యార్థి నుండి సంవత్సరానికి 26వేల రూపాయలు వసూలు చేస్తున్నారు 375 మంది ఒక విద్యార్థి 26వేల రూపాయలు సంవత్సరానికి చెల్లిస్తే 93,లక్షల 75 వేల రూపాయలు వసూలు అవుతుంది ఇలా నాలుగు సంవత్సరాలకు మూడు కోట్ల 75 లక్షల రూపాయలకు విద్యార్థుల సొమ్మును ఎంత ఖర్చు చేశారు దేనికి ఉపయోగించారని నోటీసు బోర్డులో వేయకుండా జమాఖర్చులు చూపించకుండా ఉన్నారు. మిగిలిన సొమ్మును విద్యార్థులకు వెనక్కి ఇవ్వాల్సి ఉన్న ఇంతవరకు ఇవ్వలేదని మండిపడ్డారు. మెయింటెనెన్స్ పేరుతో నెలకు 2 లక్షల రూపాయలు హాస్టల్ అకౌంట్స్ నుంచి డ్రా చేశారని ఆరోపించారు. సోలార్ ఏర్పాటు చేస్తామని రెండు లక్షల డ్రా చేసి ఇంతవరకు అది పనిచేయలేదని తెలిపారు. రూసా నిధులలో కూడా దాదాపు పది లక్షలు అవినీతి జరిగిందని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు టీసీ కావాలని కళాశాలకు వస్తే ఒక విద్యార్థి నుంచి బలవంతంగా వేయి రూపాయలు వసూలు చేశారని తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాలలో హాస్టల్ వాచ్మెన్ గా పురుషులను నియమించడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పైన పేర్కొన్న విషయాల పైన జిల్లా అధికారులతో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొని విద్యార్థుల సొమ్మును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ జిల్లా సహాయ కార్యదర్శులు వెంకట్ నాయక్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలని తహశీల్దార్‌కు వినతి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుర్రం బైలు.దేవలం తండా, బొంతల పల్లి, దిగువతొట్లిపల్లి, గ్రామాలకు సంబం ధించిన ఎస్సీ మాదిగ కుటుంబాలు దశాబ్ద కాలము ఆ గ్రామాలకు సంబంధించిన స్మశాన వాటికలు లేక చాలా ఇబ్బంది ఇబ్బంది పడుతున్నారు. కావున అధికారుల స్పందించి స్మశాన వాటిక లకు అనువైన స్థలం మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ మండల అధ్య క్షుడు కొమ్మెది గంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవోను ఉపసంహరించుకోవాలి : అంగన్వాడీలు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ స్యలు పరిష్కారం కోసం గత 28 రోజు లుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోకుండా ఏకపక్షంగా వ్యవహరించి జీవో నెంబర్ రెండును ఏర్పా టు చేసి ఎమర్జెన్సీ ని విధించి ఎస్మా ప్రయోగించి అంగ న్వాడీలు, కార్యకర్తలు హెల్పర్లను భయభ్రాం తులకు గురి చేయడం జరుగుతోం దన్నారు. వీటికి భయపడే ప్రసక్తే లేదని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు నాయకులు లక్ష్మీనారా యణ, ప్రాజెక్టు లీడర్ రంగ మ్మ, సెక్టార్ లీడర్స్ నిర సన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్క రించకుండా ఎస్మా ప్రయోగించి అంగ న్వాడి కార్యకర్తలు, హెల్పర్లను భయ భ్రాంతులకు గురి చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం సరి కాదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ తోనే తాము నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్మా ప్రయోగించిన మూ కుమ్మడిగా అందరినీ తొలగించిన భయపడే ప్రసక్తి లేదని చట్టం న్యా యం ప్రకారం కోర్టుల ద్వారా తమ హక్కు లను సాధించు కుంటా మని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లలో ఇప్పటివ రకు మహిళా పోలీసు లు, సచివాలయ సిబ్బంది ద్వారా పౌష్టికాన్ని పంపిణీ చేస్తున్నారని, వారి నివేదికల ద్వారా అనేక మంది అనారోగ్యాల గురయ్యారని ప్రభు త్వం పేర్కొనడం చూస్తే అవమానకరంగా ఉందన్నారు. తమ న్యాయమైన డిమాం డ్లను ప్రభుత్వం ఎంత త్వరగా పరిష్కరిస్తే అంత మంచిదని వారు పేర్కొన్నారు. సచివాలయంలో ద్వారా అందిస్తున్న పౌష్టి కాహారంలో తమ కష్టన ష్టాలను సచివాల సిబ్బంది, మహిళా పోలీసులు గుర్తించి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ మేరీ, సుజాత ,పద్మావతి, లక్ష్మీదేవి, కమలమ్మ, అరుణమ్మ, స్వర్ణమ్మ, గంగాదేవి, రమణమ్మ, కమలమ్మ, చెన్న మ్మ, ఆయా గ్రామాల కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## మాదిగల యుద్ధభేరిని విజయవంతం చేయండి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సాయి ఆరాధనలో యుద్ధభేరి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న విజయవాడలో రాష్ట్ర అధ్యక్షు డు పేరుపోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున మాదిగల యుద్ధభేరి మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ఉన్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప వర్గీకరణకు చట్టబద్ధత కల్పించలే దన్నారు. జనాభా ప్రాతిపదికన వచ్చే ఎన్నికలలో మాదిగలకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బీచ్ గాని పల్లి రామాంజినప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆశాది గంగిశెట్టి, జిల్లా ఇన్చార్జ్ తిప్పయ్య, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, గౌరవ అధ్యక్షుడు ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ లబ్ధిదారులకు సిమెంట్ పంపిణీ చేయాలి



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలో హౌసింగ్ లబ్ధిదారులు ప్రభుత్వం సిమెంట్ సరఫరా చేయకపోవడంతో నిరు పేదలు పక్క ఇల్లు నిర్మించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని. అర్హులైన ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం స్పందించి వెంటనే సిమెంట్ సరఫరా చేయాలని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట రెడ్డి, ఎంపీడీవో మునె ప్పులకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల లబ్ధిదారులతో కలిసి వినపత్రం అందజే శారు. ఈ సందర్భంగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సత్య సాయి జిల్లా కార్యదర్శి మున్నా మాట్లాడుతూ మండ లంలో ఇల్లు లేని నిరు పేదలు అప్పులు చేసి గోడలు, వివిధ వివిధ దశలలో ఇల్లు నిర్మిం చుకున్నారని అయితే ప్రభుత్వం ఇళ్ల లబ్ధిదా రులకు సిమెంట్ పంపిణీ చేయకపో వడంతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారని, వారికి వెంటనే సిమెంట్ పంపిణీ చేయాలని ఆ యన డిమాండ్ చేశా రు. అలాగే ఇళ్ల నిర్మాణ ఫైనల్ బిల్లులు అంధక లబ్ధిదారులు బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికైనా హౌసింగ్ అధికారులు, ప్రభు త్వం వెంటనే బిల్లులు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే తుమ్మల పంచాయతీలో కొన్ని ప్రభుత్వ భూములు రైతులకు నష్ట పరిహారం అందించకుండా రికార్డుల్లో మాత్రం సైన్స్ సిటీలో ఉన్నాయని సాకుతో రైతులు పేరుతో ఉన్న భూములను ఆన్లైన్ లో ఏపీఐఐసీ పేరుతో ఆన్లైన్ లో పొందపరచారని వాటిని వెంటనే రద్దు పరచి యధావిధిగా రైతుల పేరుతో ఆన్లైన్లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాయ లసీమ కమ్యూనిస్టు పార్టీ తరఫున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. అనంతరం డిమాం డ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ వెంకటరెడ్డికి అందజేశారు. ఈ కార్య క్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, మహిళా సంఘం నాయకురాలు శివమ్మ, శ్యామలమ్మ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## జీవో ప్రతుల దహనం



కదిరి, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై యస్మాను ప్రయోగిం చడానికి వ్యతిరేకిస్తూ సోమవారం అంగ న్వాడీ వర్కర్లు పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద ఎస్మా జీవోల ను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ వర్కర్స్ యూని యన్ నాయకులు మాబునిసా, సుజాత, లక్ష్మి దేవి, సువర్ణ, మాధవి, రామల క్ష్మమ్మ, సిఐటియు నాయకులు జగన్మో హన్, రామ్మోహన్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శాంతి యుతంగా, ప్రజాస్వా మ్యతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయో గించడం సరికాద న్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యా యాదవ్, ఆర్ సి పి జిల్లా కార్యదర్శి నాగన్న తరపున మద్దతు తెలిపారు.

## సేవా సుప్రీమ్ ఏజెన్సీ రద్దు చేయాలి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్న సేవా సుప్రీం, ఎస్ ఎస్ ఆర్ ఏజెన్సీలను రద్దు చేయాలని సోమవారం కలెక్టరేట్లో జరిగిన స్పందనలో జాయింట్ కలెక్టర్ కేతన కార్గ్ కు పి డి ఎస్ యు, ఐసా నాయకులు వినతి పత్రం అందజేశారు. పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, ఐసా అధ్యక్ష కార్యదర్శులు ,నరసింహులు, అబ్దుల్ ఆలం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 13 జిల్లాలలో పనిచేస్తున్న వర్కర్స్ ఆవేదన ఎవరితోనైనా చెప్పితే ఉద్యోగాలు తొలగిస్తామంటూ బెదిరింపులు కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. ప్రతి కార్మికుడి పేరుతోనూ ప్రభుత్వం రూ.13 వేల నుంచి రూ.15 వరకు ఇస్తుంటే సేవా సుప్రీం ఏజెన్సీ మాత్రం రూ 7000 నుంచి 8000 వరకు మాత్రమే చెల్లిస్తూ కోట్ల రూపాయలు దోచుకుంటూ కార్మికులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఇవన్నీ గురుకుల సొసైటీ అధికారులకు తెలిసిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం నగర కన్వీనర్ జొల్లు ఓబుల రాజు అంబేద్కర్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ వస్థాపక అధ్యక్షులు చిన్న ఆంజనేయులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం దిగొచ్చే వరకు తగ్గేదేలే..

- ఎస్మాతో మమ్మల్ని తొలగిచడం కాదు.. మా ఓట్లతో నిన్నే సాగనంపుతాం
- అంగన్‌వాడీల 24 గంటల రిలే దీక్షలకు రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల మద్దతు



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** 'కడుపు మండి హక్కుల సాధన కోసం రోడ్లెక్కాం. ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానం మేరకు తెలంగాణా కంటే అదనపు వేతనాలు ఇవ్వాల్సిందే. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం దొగిచ్చి మాకు న్యాయం చేస్తే సరి, లేకపోతే పోరాటాలు మరింత ఉధృతం చేస్తాం. ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు దిగినా తగ్గేదే లే' అంటూ అంగన్‌వాడీ కార్మికులు ప్రభు త్వాన్ని హెచ్చ రించారు. సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ అంగన్‌వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాడు 28వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఆయా మండల కేంద్రా ల్లో వినూత్న పద్ధతుల్లో నిరసనలు తెలిపారు. అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా విధించ డాన్ని నిరసిస్తూ మూడు రోజులుగా కలెక్టరేట్ ఎదుట 24 గంటల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఒక్కొక్క రోజు 12 మంది చొప్పున కార్మికులు 24 గంటల పాటు పస్తులుంటూ శిబిరంలో ఎముకలు కొరికే చలిలోనే నిద్రిస్తూ నిరసనలు తెలియజేస్తు న్నారు. సోమవారం నాటి దీక్షలకు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిపిఐ జిల్లా కార్య దర్శి జాఫర్, జనసేన పార్టీ జిల్లా నాయకులు బాబురావు, భవాని రవికుమార్, సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు చంద్ర శేఖర్, సిపిఎంఎంల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాదాగాంధీ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి, కౌ లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగ య్య, ఎస్‌యుసిఐ నాయకులు నాగముత్యా లు, సిపిఎం నగర కార్యదర్శులు వి.రా మిరెడ్డి, ఆర్‌వి.నాయుడు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల హక్కులు అమలు చేయమని అడుగు తుంటే ఎస్మా ప్రయోగించడం ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. 10 డిమాండ్ల పెట్టినప్పు డు ప్రధాన డిమాండ్ లనైనా పరిష్కరిస్తే కార్మికులు శాం తిస్తారని తెలిపారు. ఆర్థిక పరమైన ప్రధాన డిమాం డ్లను కాదని ఇతర అంశాలపైనే ప్రభుత్వ పెద్దలు చర్చలు జరపమనడం ధ్వంద నీతికి అద్దం పడుతోం దన్నారు. మహిళలు రోడ్లపై వచ్చి పోరాడుతుంటే కనీసం ప్రజాప్రతి నిధులుగా ఎవ్వరూ కూడా వచ్చి పరామర్శిం చిన పోపాన పోలేదన్నారు. ఏ ముఖం పెట్టుకుని రాబోవు రోజుల్లో ఓట్లు అడుగు తారని విమర్శించారు.

ప్రభుత్వానికి పోలీసు ల పహారాలో చట్టాలు అమలు చేస్తూ అన్ని వర్గాలనూ ఇబ్బందులకు గురి చేస్తోంద న్నారు. ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తూ తప్పులను సరి చేసుకోవాల్సింది పోయి, మొండిగా వ్యవహరించే ధోరణి చూస్తుంటే వైసిపి ప్రభుత్వానికి పతనం అయ్యే గడియలు దగ్గరపడ్డాయని ఎద్దేవా చేశారు. అంగన్ వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శకుంతల, రమాదేవి, కోశాది కారి జమున మాట్లాడు తూ ఎస్మాతో కార్మికులను తొలగిస్తామంటూ బెదిరిస్తు న్నారు. రాబోవు ఎన్నికల్లో మా ఓట్లతో ప్రభుత్వాన్ని తొలగించే శక్తి అంగన్ వాడీలకు ఉందన్న సత్యాన్ని ముఖ్యమంత్రి గ్రహించాల న్నారు. వేతనాలు పెంచి సమ్మె విరమిస్తే సరి, అలా కాదని ఎస్మాలతో బెదిరిస్తామంటే భయపడేది లేదని, సమ్మెలోకి దిగకముందే తాడోపేడో తేల్చుకోవడానికి సమ్మె చేపట్టా మని హితవు పలికారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా నాయకులు రామాంజి నేయు లు, ముత్తుజా, అంగన్‌వాడీ కార్మికుల యూనియన్ నగర అధ్యక్షురాలు జయభా రతి, అరుణమ్మ, రుక్మిణి, కాత్యాయని, నక్షత్ర పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అడిషనల్ ఎస్పీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అఖిల భారత యువజన సమాఖ్య( ఏఐవైఎఫ్) 2024 క్యాలండర్ ను జిల్లా అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక దృక్పథం తో పాటుపడాలని ఉన్నతమైన ఆలోచనలతోనే ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎందరో యువత క్రమశిక్షణతో తమ జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేరుకున్నారనీ అలాంటి యువత మన దేశానికి స్ఫూర్తిదాయకమన్నారు. యువత దేశానికి దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన వారిని యువత వల్లే దేశాభివృద్ధి అవుతుందని తెలి పారు. చదువు తమ భవిష్యత్తుని తమ తలరాతను తీర్చిదిద్దు కుంటారని వ్యసనాలకు దూరంగా ఉండి భవితని తీర్చిది ద్దుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ ,అధ్యక్ష ఆనంద్ కుమార్, సంతోష్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి రాకెట్ల రాము, ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ ,రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనంజయ, నగర నాయకులు శ్రీకాంత్ వినయ్ పాల్గొన్నారు.

## వడ్డెర్ల సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లండి

### - పెండ్యాల శ్రీలతకు వినతిపత్రం అందచేసిన వడ్డెర ఐక్య సాధన సమితి నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వడ్డెర్ల సమస్యలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేలా చూడాలని రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటి సభ్యురాలు పెండ్యాల శ్రీలతకు భారతీయ వడ్డెర ఐక్యత ఎస్టీ సాధన సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వడ్డే కుళ్ళయప్ప సోమవారం లేఖను అందచేశారు. ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర్లు దాదాపు 35 లక్షల మంది ఉన్నారని వారిదామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యతను కల్పిస్తూ వారిని ఎస్టీ జాబితాలోకి చేర్చాలని జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చి వడ్డెర్లను నమ్మించి మోసం చేశాడన్నారు. మీ సమస్యలను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల రాష్ట్ర అధ్యక్షులు వడ్డే సురేష్, ఉపాధ్యక్షులు నాగేశ్వర్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల ఆంజనేయులు ,జిల్లా అధ్యక్షులు పీట్ల ఆనంద్ ,సలహాదారులు మల్లెల కాసిం పాల్గొన్నారు.




పెండ్యాల శ్రీలతకు లేఖను అందచేస్తున్న వడ్డెర ఎస్టీ సాధన సమితి నాయకులు

# విలేకరులపై వైసీపీ రౌడీల దాడిని ఖండిస్తున్నాం..

**– దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి – ఈ ఘటనపై వైసిపి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శివరాం రెడ్డి స్పందించాలి**

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ పట్టణంలో వైసిపి ఆధ్వర్యంలో 7వ తేదీన జరిగిన సామాజిక సాధికారిక బస్సు యాత్ర కార్యక్రమానికి న్యూస్ కవరేజ్ చేయడానికి వెళ్లిన ఈనాడు మరియు ఈటీవీ పత్రికా విలేకరులు ఎర్రీస్వామి, సంపత్, భీమప్ప, మంజు పైన దాడికి పాల్పడిన వైసీపీ రౌడీల పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్ డిమాండ్ చేస్తూ సోమవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. విలేకర్ల పైన దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. పత్రికా విలేకరుల ప్రజాస్వామ్య స్వేచ్ఛను వైకాపా నాయకులు హరించడం బాధాకరమన్నారు. విలేకరులపై దాడికి పాల్పడిన వైకాపా రౌడీలను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఉరవకొండ వైసీపీ ఇన్చార్జి విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శివరాం రెడ్డి తక్షణం స్పందించాలని డిమాండ్ చేశారు. నిజాన్ని నిర్భయంగా స్వేచ్ఛగా ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియజేసే విలేకరుల పైన సైతం వైకాపా ప్రభుత్వంలో దాడులు జరుగుతూ ఉండడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణం ఈ అంశంపై స్పందించాలని డిమాండ్ చేశారు. విలేకరులపై దాడికి పాల్పడిన వైసీపీ రౌడీలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించకపోతే భవిష్యత్తులో ఇతర ప్రజా సంఘాలు మరియు కలిసివచ్చే రాజకీయ పార్టీలతో ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రజాస్వామ్య స్వేచ్ఛను కాపాడుకునే విధంగా పోరాటాలు నిర్వహిస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.